# చట్టం

సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

బుధవారం
హైదరాబాద్
12.03.2025

సంపుటి : 15 సంచిక: 183
పేజీలు: 8 వెల: రూ.5

@ChattamTV




## చాంపియన్స్ ట్రోఫీ విజేతలను బీసీసీఐ ఎందుకు సన్మానించలేదు..? అసలు కారణం ఏంటంటే..?

దాదాపు 12 సంవత్సరాల తర్వాత టీమిండియా మరోసారి చాంపియన్స్ ట్రోఫీని గెలిచింది. కెప్టెన్ రోహిత్ శర్మ, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ సహా పలువురు జట్టు సభ్యులు స్వదేశానికి తిరిగి వచ్చారు. సోమవారం రాత్రి రోహిత్ ముంబయికి చేరుకున్నాడు. జట్టు సభ్యులు దేశంలోని వివిధ నగరాలకు వెళ్లారు. అయితే, టీమిండియా టీ20 ప్రపంచకప్ గెలిచిన సందర్భంలో బీసీసీఐ ఆటగాళ్లను సత్కరించిన విషయం తెలిసిందే. మరి చాంపియన్స్ ట్రోఫీని నెగ్గిన జట్టును ఎందుకు సన్మానించలేదనే అభిమానులు చర్చించుకుంటున్నారు. ఈ విషయంపై బీసీసీఐ వర్గాలు క్లారిటీ ఇచ్చాయి. చాలా మంది ఆటగాళ్లు.. కుటుంబాలతో దుబాయిలోనే ఉన్నారు. భారత్ విజేతగా నిలిచిన అనంతరం పలువురు ఆటగాళ్లు ముందుగానే బయలుదేరగా.. మరికొందరు ఆలస్యంగా స్వదేశానికి వచ్చారు. గంభీర్, ఫాస్ట్ బౌలర్ హర్షిత్ రాణా సోమవారం రాత్రే ఢిల్లీకి చేరుకున్నారు. స్టార్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ ఆదివారమే భార్య అనుష్క శర్మతో కలిసి దుబాయిలోని హోటల్ నుంచి బయలుదేరి వెళ్లాడు.

# బల్కంపేట గుడి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి

- 'ప్రసాద్' పథకం కింద నిధుల మంజూరు
- ప్రాజెక్ట్ వివరాలు తెలిపిన కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షేకావత్



**చట్టం , హైదరాబాద్ :** తెలంగాణ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. దేశంలో ఆలయాల అభివృద్ధి, టెంపుల్ టూరిజం కోసం కేంద్రం ప్రభుత్వం కొత్తగా 'ప్రసాద్' పథకం తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా కొత్తగా తీసుకొచ్చిన 'ప్రసాద్' పథకం కింద హైదరాబాద్‌లోని బల్కంపేట రేణుకా ఎల్లమ్మ దేవస్థానంలో అభివృద్ధి పనులకు కేంద్రం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు వివరాలను స్వయంగా ఎక్స్ వేదికగా కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షేకావత్ వెల్లడించారు. ఈ ప్రాజెక్టు ద్వారా రూ. 4.21 కోట్ల వ్యయంతో, ఒకేసారి 200 మందికి పైగా వసతి కల్పించే ఆధునిక సౌకర్యాలతో కూడిన 3 అంతస్తుల అన్నదాన భవనాన్ని అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి, బీజేపీ స్టేట్ చీఫ్ కిషన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. రేణుకా ఎల్లమ్మ దేవస్థానం అభివృద్ధి ప్రాజెక్టుకు ఆమోదం తెలిపినందుకు ప్రధాని మోడీ, కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షేకావత్ లకు ధన్యవాదాలు తెలిపారు. ఇది భక్తులకు సౌకర్యాలను పెంచడమే కాకుండా హైదరాబాద్‌లో ఆలయం ఆధ్యాత్మిక వారసత్వాన్ని కాపాడటానికి కూడా దోహదపడుతుందని కొనియాడారు. కాగా, గతంలో తెలంగాణలోని ప్రముఖ ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయం ప్రసాద్ పథకంలో స్థానం సంపాదించిన విషయం తెలిసిందే. ఈ ఆలయంలో 100 గదుల సామర్థ్యం గల అతిథి గృహం, అన్నప్రసాద భవనం, క్యూ కాంప్లెక్స్‌లను అభివృద్ధికి ఆమోదం తెలిపారు.




# తగ్గదేలే!

- ప్రజా సమస్యలపై దూకుడుగా వెళ్దాం
- ప్రభుత్వానికి సరిపడా సమయం ఇచ్చాం
- ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేయాలి
- బీసీ, ఎస్సీ రిజర్వేషన్ల బిల్లుకు మద్దతుగా గొంతు వినిపించాలి
- గురుకుల పాఠశాలలు నిర్వీర్యమవుతున్న తీరుపై ప్రశ్నించాలి
- ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వ వైఖరిని నిలదీయాలి
- సీఎల్పీ భేటీలో పార్టీ ఎమ్మెల్యేలకు కేసీఆర్ దిశానిర్దేశం
- నేడు అసెంబ్లీకి హాజరుకానున్న బీఆర్ఎస్ అధినేత

**చట్టం , హైదరాబాద్:** రాష్ట్రంలో బుధవారం నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ భవన్‌లో పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ శాసనసభాపక్ష సమావేశం జరిగింది. అసెంబ్లీ, మండలిలో అనుసరించాల్సిన వ్యూహాలపై పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేశారు. అప్పుల విషయంలో కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలన్నారు. భారీగా అప్పులు చేసినా కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేయట్లేదన్నారు. రైతు బంధు, సాగునీరు ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. ''హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందింది. కాంగ్రెస్ ప్రభుత్వానికి మూడోవంతు సమయం పూర్తయింది. ప్రభుత్వానికి సరిపడా సమయం ఇచ్చాం. అసెంబ్లీ, మండలిలో ప్రజల గొంతుకగా పనిచేయాలి. ప్రజల సమస్యలపై దూకుడుగా వెళ్లాలి. తెలంగాణ ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేయాలి. ప్రభుత్వం అవినీతి, ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై పోరాడాలి. భారాసపై ప్రభుత్వ తప్పుడు నిందలను తిప్పి కొట్టాలి. రైతుల సమస్యలు, మంచినీటి కొరతపై సభలో పోరాడాలి. బీసీ, ఎస్సీ రిజర్వేషన్ల బిల్లుకు మద్దతుగా గొంతు వినిపించాలి. గురుకుల పాఠశాలలు నిర్వీర్యమవుతున్న తీరుపై ప్రశ్నించాలి. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాలి. మహిళలకిచ్చిన హామీలను నెరవేర్చాలని కొట్లాడాలి. ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వ వైఖరిని నిలదీయాలి. దళితబంధు నిలిపివేయడంపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి. ప్రజల కష్టాలపై ఉభయ సభల్లో ప్రశ్నించాలి'' అని పార్టీ నేతలకు కేసీఆర్ సూచించారు.



### మూడు గంటలపాటు భేటీ

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన దాదాపు మూడు గంటల పాటు ఎల్పీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. ప్రజల పక్షాన గట్టిగా పోరాడాలని సమావేశం నిర్ణయించింది. సభలో ఇంకా ప్రతి భావంతంగా ప్రజాసమస్యలపై పోరాడేందుకు సభ్యులను ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకునేందుకు డిప్యూటీ లీడర్లను నియమించనున్నట్లు కేసీఆర్ తెలిపారు. ఎల్పీ సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, శాసనసభ సభ్యులు, మండలి సభ్యులు పాల్గొన్నారు.



# కేంద్ర మంత్రిపై ప్రివిలేజ్ మోషన్

- డీఎంకే ఎంపీ కనిమొళి లోక్‌సభలో ఈ తీర్మానం
- తీర్మానాన్ని పరిశీలించనున్న స్పీకర్ ఓం బిర్లా

**చట్టం న్యూఢిల్లీ:** తమిళుల మనోభావాలు దెబ్బతీశారంటూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌పై మండిపడుతున్న డీఎంకే పార్టీ.. ఆయనపై ప్రివిలేజ్ మోషన్ ఇచ్చింది. ఆయన చట్ట సభను తప్పుదోవ పట్టించారని ఆరోపిస్తూ డీఎంకే ఎంపీ కనిమొళి లోక్‌సభలో ఈ తీర్మానం దాఖలు చేశారు. తమిళనాడు.. అక్కడి ప్రజలు అనాగరికులు అంటూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చేసిన వ్యాఖ్యలను నేను తీవ్రంగా ఖండిస్తున్నా. ఆయన తక్షణమే క్షమాపణలు చెప్పాలని డీఎంకే, 8 కోట్ల మంది తమిళుల తరఫున నేను డిమాండ్ చేస్తున్నా అని అన్నారామె. జాతీయ విద్యా విధానం విషయంలో తమిళనాడు ప్రభుత్వం యూటర్న్ తీసుకుందని.. ఈ విషయంలో ఏమాత్రం నిజాయితీ లేకుండా వ్యవహరించిందని ధర్మేంద్ర ప్రధాన్ మండిపడిన సంగతి తెలిసిందే. ''వాళ్లకు ఏమాత్రం నిజాయితీ లేదు. విద్యార్థుల జీవితాలు నాశనం చేసేలా రాజకీయాలు చేస్తున్నారు'' అంటూ సోమవారం బడ్జెట్ మలివిడత సమావేశాల సందర్భంగా లోక్‌సభ వ్యాఖ్యలు చేశారు. దీంతో డీఎంకే ఎంపీలు ఆందోళనకు దిగగా.. సభ వాయిదా పడింది. అయితే కేంద్ర మంత్రి వ్యాఖ్యలపై డీఎంకే భగ్గుమంది. ధర్మేంద్ర ప్రధాన్‌వి తలపొగరు వ్యాఖ్యలని డీఎంకే అధినేత, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ అన్నారు. ఇది తమిళులను అవమానించడమేనని, ప్రధాని మోదీ ఇలాంటి వ్యాఖ్యలను అంగీకరిస్తారా? అంటూ మండిపడ్డారు. మరోవైపు.. పీఎం శ్రీ పథకం విషయంలో తమిళనాడు ప్రభుత్వం ఎంవోయూపై సంతకాలకు అంగీకరించి.. ఆపై వెనక్కి తగ్గిందని ధర్మేంద్ర ప్రధాన్ ప్రకటించారు. అయితే ఇది ఏమాత్రం నిజం కాదని.. ఈ ప్రకటన పార్లమెంట్‌ను తప్పుదోవ పట్టించేదేనని.. ఇది సభా హక్కుల ఉల్లంఘన కిందకు వస్తుందని డీఎంకే అంటోంది. ఈ నేపథ్యంలో ఎంపీ కనిమొళి ప్రివిలేజ్ మోషన్ దాఖలు చేయగా.. ఆ తీర్మానాన్నిస్పీకర్ ఓం బిర్లా పరిశీలించనున్నారు. ఒకవేళ స్పీకర్ గనుక ఆ తీర్మానాన్ని అంగీకరిస్తే దర్యాప్తునకు ఆదేశిస్తారు. అందులో ఉల్లంఘన జరిగినట్లు తేలితే క్రమశిక్షణా ఉల్లంఘన కింద చర్యలు తీసుకుంటారు.

# కర్నాటక అసెంబ్లీలో తెలంగాణ గ్యారంటీల లొల్లి

- కాంగ్రెస్ సర్కారు అమలు చేస్తున్న పథకాలపై చర్చ
- స్కీమ్స్ కు నిధుల సమకూర్చడం సవాల్ అని రేవంత్ రెడ్డి చెప్పారన్న విపక్ష నేత
- సమితుల్లో కాంగ్రెస్ కార్యకర్తలను అధ్యక్షులుగా నియమించడంపై మండిపడ్డ బీజేపీ



**చట్టం బెంగళూరు:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల పై మంగళవారం కర్ణాటక అసెంబ్లీలో చర్చ జరిగింది. కర్ణాటక ప్రభుత్వం తమ 5 గ్యారంటీల అమలు కోసం ఏర్పాటు చేసిన సమితుల్లో కాంగ్రెస్ కార్యకర్తలను అధ్యక్షులుగా నియమించి వారికీ కేబినెట్ హోదా కల్పించడం పై విపక్షాలు మండిపడ్డాయి. ప్రభుత్వ పథకాల అమలు పర్యవేక్షణకు స్థానిక ఎమ్మెల్యేలను నియమించకుండా, పార్టీ సభ్యుల కోసం కోట్లను ఖర్చు చేస్తున్నట్లు బీజేపీ సభ్యుడు ఎంపీ కృష్ణప్ప ఆరోపించారు. ఈ సందర్భంగా విపక్ష నేత ఆర్.అశోక్ కలగచేసుకుని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల చేసిన వ్యాఖ్యలను సభలో ప్రస్తావించారు. 'గ్యారంటీల అమలుకు డబ్బు సమాకూర్చటం ఎంత సవాలో తాను సీఎం అయిన తర్వాతే తెలిసొచ్చిందని, మీ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డే స్వయంగా చెప్పారు. ఏటా రూ.18వేల కోట్లు పెన్షన్లు, జీతాలకు చెల్లిస్తూ గ్యారంటీల ఖర్చును మోయటం భారమని ఒప్పుకొన్నారు. ఈ గ్యారంటీలపై జాతీయ స్థాయిలో చర్చ అవసరమని ఇటీవల ఓ మీడియా కాన్‌క్లేవ్‌లో సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. గ్యారంటీల అమలు కష్టమని పక్క రాష్ట్ర సీఎం అభిప్రాయపడుతుంటే, కర్ణాటక కాంగ్రెస్ కార్యకర్తలకు ఈ గ్యారంటీ అమలు పేరిట 5ఏళ్లలో రూ.50కోట్లు ఖర్చు చేసేందుకు సిద్ధం అయ్యారు' అని ఆర్.అశోక్ తీవ్రంగా విమర్శించారు. మరో బీజేపీ సభ్యుడు ఎం.సతీశ్‌రెడ్డి సభలో మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో గత వైసీపీ ప్రభుత్వం వ్యవహరించిన తీరును గుర్తు చేశారు. సంక్షేమ పథకాల అమలుకు పార్టీ సభ్యులను నియమించి సర్కారు సొమ్మును గత వైసీపీ ప్రభుత్వం వృథా చేసిందని గుర్తు చేశారు. విపక్ష సభ్యుల వాదనలకు డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ బదులిస్తూ సర్కారు పథకాలను లబ్ధిదారులకు చేర్చేందుకు పార్టీ కార్యకర్తలు సహకరిస్తే తప్పేంటని ప్రశ్నించగా, డీసీఎం సమర్థనపై విపక్ష సభ్యులు ఆందోళనకు దిగడంతో సభలో గందరగోళం నెలకొంది.

## బుజ్జగింపు రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు



**చట్టం , హైదరాబాద్:** కుల, బుజ్జగింపు రాజకీయాలకు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు కేరాఫ్ అడ్రస్ గా మారిపోయాయని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి అన్నారు. తాజాగా కర్నాటకలో ప్రవేశపెట్టిన మోడర్న్ ముస్లిం లీగ్ బడ్జెట్ అయినా, తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన రంజాన్ రాయితీలు అయినా.. ఓ వర్గం కోసం ప్రకటించినట్టుగా ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. ప్రత్యేకంగా ఒక నిర్దిష్ట సమాజానికి ప్రకటించిన ఉచితాలు అయినా, ఆయా వర్గాలకు అనుకూలంగా ప్రవర్తించడంలో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు ఒకదాన్ని మించి మరొకటి పోటీ పడుతున్నట్లు అర్థమవుతోందని ఆయన ఎద్దేవా చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన ట్వీట్ చేశారు. కాంగ్రెస్ ముస్లిం పండుగలకు రాయితీలు ఇస్తూ.. హిందూ పండుగలకు మాత్రం ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వడం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో హిందూ పండుగలపై ఆయా ప్రభుత్వాలు ఆంక్షలు విధించడాన్ని ఆయన ఖండించారు.

## గండిపేటలో కారు బీభత్సం



**చట్టం , హైదరాబాద్:** నగర శివారులోని గండిపేట మూవీ టవర్స్ వద్ద మంగళవారం సాయంత్రం ఘోర ప్రమాదం జరిగింది. కారు అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు నడుపుతున్న శ్రీకర్ అక్కడికక్కడే మృతి చెందగా, హేమసాయి, వివేక్, సుజన్, కార్తికేయ, హర్షకు తీవ్ర గాయాలయ్యాయి. ఎంజీఐటీ కాలేజీ ఇంజినీరింగ్ విద్యార్థులు ఆరుగురు కారులో నార్సింగి నుంచి నియోపోలిస్ వైపు వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. అతివేగమే ప్రమాదానికి కారణమని స్థానికులు చెబుతున్నారు. వేగంగా స్తంభాన్ని ఢీకొట్టడంతో కారు నుజ్జు నుజ్జు అయ్యింది. క్షతగాత్రులను సమీపంలోని కాంటినెంటల్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనా స్థలికి చేరుకున్న నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రాజ్యసభలో రగడ

- దుమారం రేపిన ఖర్గే వ్యాఖ్యలు
- క్షమాపణలు చెప్పిన ఏఐసీసీ ప్రెసిడెంట్

**చట్టం న్యూఢిల్లీ:** ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున్ ఖర్గే రాజ్యసభలో మంగళవారం చేసిన వ్యాఖ్యలపై పెద్ద ఎత్తున దుమారం చెలరేగడంతో ఆయన ఎట్టకేలకు దిగిచ్చారు. తాను చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నానని, అందుకు క్షమాపణలు తెలుపుతున్నానని అన్నారు. దీనిలో భాగంగా డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్‌కు క్షమాపణలు చెప్పారు. జాతీయ ఎడ్యుకేషన్ పాలసీపై తాము చర్చ చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని, మంత్రి ధర్మంద్ర ప్రధాన్ ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. ఆ క్రమంలోనే ప్రభుత్వాని తోసి వేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని వ్యాఖ్యానించారు. దీనిపై బీజేపీ మండిపడింది. ఆయన వ్యాఖ్యలు అవమానకంగా ఉన్నాయని, అసభ్య పదజాలాన్ని వాడారని, అది క్షమించరానిదని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆరోపించారు. ఆ వ్యాఖ్యలకు కచ్చితంగా ఖర్గే క్షమాపణలు చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు అదే సమయంలో ఆయన వాడిన పదాన్ని కూడా రికార్డులనుండి తొలగించాలన్నారు. దాంతో దిగి వచ్చిన ఖర్గే.. రాజ్యసభ చైర్మన్ కు క్షమాపణలు తెలియజేశారు. 'నేను ఇక్కడ సభను ఉద్దేశించో, లేక మిమ్మల్ని(రాజ్యసభ చైర్మన్ చైర్) ను ఉద్దేశించో ఆ వ్యాఖ్యలు చేయలేదు. కేవలం ప్రభుత్వ విధానాలపైనే ఆ వ్యాఖ్యలను చేశాను. ఆ వ్యాఖ్యలు మీకు అభ్యంతరకరంగా ఉంటే వెనక్కి తీసుకుంటాను. అందుకు క్షమాపణలు తెలియజేస్తున్నాను' అని ఖర్గే పేర్కొన్నారు. ఇదిలా ఉంటే, తమిళుల మనోభావాలు దెబ్బతీశారంటూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌పై డీఎంకే పార్టీ.. ఆయనపై ప్రివిలేజ్ మోషన్ ఇచ్చింది. ఆయన చట్ట సభను తప్పుదోవ పట్టించారని డీఎంకే ఎంపీ కనిమొళి లోక్‌సభలో ఈ తీర్మానం దాఖలు చేశారు. తమిళనాడు.. అక్కడి ప్రజలు అనాగరికులు అంటూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చేసిన వ్యాఖ్యలను నేను తీవ్రంగా ఖండిస్తున్నా. ఆయన తమిళిలకు వెంటనే క్షమాపణలు చెప్పాలని డీఎంకే, 8 కోట్ల మంది మా ప్రజల తరఫున నేను డిమాండ్ చేస్తున్నాను' అని ఆమె పేర్కొన్నారు.




CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

## టెన్త్ విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ అందించిన బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్




**చట్టం మెదక్ ప్రతినిధి :** మెదక్ జిల్లా చేగుంట మండలం చందాయపేట గ్రామంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ముఖ్యఅతిథిగా స్థానిక తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ హై స్కూల్ లో టెన్త్ క్లాస్ విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ అందజేశారు. స్టూడెంట్స్ ఎగ్జామ్స్ బాగా రాసి చందాయిపేటను జిల్లాలో మంచి పేరు తేవాలని ఆకాంక్షిస్తూ టెన్త్ క్లాస్ స్టూడెంట్స్ ను అందరికీ శుభాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వి.కిషన్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ బుడ్డసంతోష, సీనియర్ ఉపాధ్యాయులు అజిత, విఠల్ రెడ్డి, నర్సింలు, సిద్ధరాములు, బంగారయ్య దామోదర్, వీణ, సౌజన్య, స్వప్న, శ్రీనివాస్, రాములు, సలీం, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి ఆడబిడ్డలకు వరం లాంటిది పోచారం



**చట్టం న్యూస్ మోస్రా / వర్ని :** నిజామాబాద్ జిల్లా బాన్సువాడ పట్టణ కేంద్రంలోని తన నివాసంలో వర్ని,చందూర్, కోటగిరి, మండలాల కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ 82 చెక్కులను లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజక వర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి పంపిణీ చేశారు. అందులో వర్ని మండలంలో 19 మంది లబ్ధిదారులకు రూ.19,02,204 విలువగల, చందూర్ మండలంలో 07 మంది లబ్ధిదారులకు రూ.7,00,812 విలువ గల, కోటగిరి మండలంలో 56 మంది లబ్ధిదారులకు రూ.56,06,496 విలువ గల మొత్తం 82 లబ్ధిదారులకు రూ.82,09,512 విలువ గల చెక్కులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కోటగిరి మండల మార్కెట్ కమిటీ అధ్యక్షులు గైక్వాడ్ హన్మంతు, కోటగిరి మండల మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు అనిల్, మాజీ సర్పంచులు కర్లం సాయి రెడ్డి, సత్యనారాయణ, కిసాన్ కేత్ కాంగ్రెస్ బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్ శనిగరం కిషన్, తగులేపల్లి మాజీ సర్పంచ్ వెంకన్న, జలాల్పూర్ బాలు, వర్ని, చందూర్, కోటగిరి మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.


## సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత



**చట్టం, భైంసా :** బాధిత కుటుంబానికి మంగళవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందించిన ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణ్ రావు పటేల్ ఆధ్వర్యంలో భైంసా పట్టణంలోని తమ నివాస గృహంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును లింగురం భోజన్న కు 32500 రూపాయలు వరకు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యం రెడ్డి, బాధితుడికి అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాల అమలు చేస్తున్న నేపథ్యంలో పేద నిరుపేద కుటుంబ సభ్యులకు ఏమైనా కానీ నేరుగా వచ్చి మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావు పటేల్ దృష్టికి తీసుకెళ్తే వారు అధిష్టానానికి పంపి తమ సమస్యలను పరిష్కరిస్తారని మాకు ప్రగాఢ నమ్మకం ఉందని అన్నారు. వీరితో పాటు ఈ కార్యక్రమం ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ తాలూకా అధ్యక్షులు మమ్మద్ షఫీ, మమ్మాయి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేత్రపర్వంగా పద్మావతి శ్రీనివాస కళ్యాణ మహోత్సవం


- **వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రామారావు పటేల్**
- **తరలివచ్చిన అశేష భక్తజనం**



**చట్టం, భైంసా :** భైంసా పట్టణంలోని లక్ష్మీ వెంకటేశ్వర ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం పద్మావతి శ్రీనివాసుల కళ్యాణ మహోత్సవం వైభవపీతంగా జరిగింది. వేద పండితుల ఆధ్వర్యంలో చేపట్టిన కళ్యాణ ఘట్టం కమనీయంగా కొనసాగింది. ఉదయం వేళ మాడ వీధుల్లో స్వామివారిని, పద్మావతి అమ్మవారి ఉత్సవ విగ్రహాలను ఊరేగించి, భక్తులు పెళ్ళికొడుకు, పెళ్లికూతురు బంధువులుగా మారి వేడుకలను జరుపుకున్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక కళ్యాణ మండపం ఏర్పాటుచేసి కళ్యాణ ఘట్ట ప్రాముఖ్యతను వేద పండితులు వివరించారు. ఈ సందర్భంగా మహిళలు, చిన్నారులు, వేదపండితులు చేపట్టిన నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని పూజలు నిర్వహించారు. కమిటీ సభ్యులు ఎమ్మెల్యేని స్వాగతించి శాలువాతో సత్కరించారు. కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ అనంద్ రావ్ పటేల్, నాయకులు విలాస్ గాదేవార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బి గంగాధర్ తో పాటు ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు, సభ్యులు పలువురు తదితరులు పాల్గొన్నారు.

## అదనపు గదుల కోసం 3.97 కోట్లు మంజూరు

- **భూమి పూజ చేసిన ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్**



**చట్టం, భైంసా :** విద్యాభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతానని, నియోజకవర్గం విద్యారంగంలో మరింత అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. మంగళవారం భైంసాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కేంద్ర ప్రభుత్వ నిధులు ఉషా పథకం కింద మూడు కోట్ల 97 లక్షల రూపాయలతో నిర్మించనున్న అదనపు గదుల నిర్మాణానికి ఆయన భూమి పూజ చేసిన సందర్భంగా మాట్లాడారు. కళాశాల అభివృద్ధికి మొత్తం ఐదు కోట్ల రూపాయల నిధులు మంజూరు కావడం జరిగిందని, మిగతా నిధులను కళాశాలలో కంప్యూటర్ లు, ఇతరత్రా పనుల కోసం వెచ్చిస్తామన్నారు. కళాశాల అభివృద్ధి కోసం ప్రిన్సిపల్ అధ్యాపకులు పనిచేస్తున్న తీరును ఆయన అభినందించారు. విద్యార్థులు లక్ష్యసాధనతో ముందుకు సాగి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కళాశాల అధ్యాపక బృందం ఘనంగా స్వాగతించి, శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కే. బుచ్చయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ బి గంగాధర్, డాక్టర్ నగేష్ తో పాటు పట్టణ మండల బిజెపి నాయకులు, పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# పలు పోలీస్ స్టేషన్లో విస్తృతంగా వార్షిక తనిఖీలు

- **ప్రజల మన్ననలు పొందేలా విధులు నిర్వహించాలి**
- **జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల**




**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర పోలీసుల ఆదేశాల మేరకు నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల మంగళవారం నిర్మల్ పట్టణంతోపాటు గ్రామీణ విభాగాలు ఉన్న పలు పోలీస్ స్టేషన్లను వార్షిక తనిఖీలో భాగంగా విస్తృతంగా పర్యటించి పలు రికార్డులను తనిఖీ చేశారు అంతకుముందు వీరికి పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించి అనంతరం పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసరప్రాంతాల పరిశీలించారు. 5s ఇంప్లిమెంటేషన్ ని పరిశీలించి ఫైలు సక్రమమైన పద్ధతిలో ఉంచాలని, 5s ఇంప్లిమెంటేషన్ అమలు చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో ఉన్న రికార్డులను తనిఖీ చేశారు. నామినల్ రోల్స్ ను పరిశీలించి హెచ్ఆర్ఎంఎస్ తనిఖీ చేసి హెచ్ఆర్ఎంఎస్ లో నియుక్తం చేసిన డ్యూటీల ప్రకారం పట్టిక ఉండాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏ తరహా కేసులు ఎక్కువ నమోదవుతున్నాయి అడిగి తెలుసుకున్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను, గ్రేవ్ కేసెస్ లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. సిబ్బంది యొక్క సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల ఎస్పి మాట్లాడుతూ... విధినిర్వహణలో అధికారులు సిబ్బంది పోటీపడి విధులు నిర్వహించాలని అంకిత భావంతో విధులు నిర్వహించే వారికి రివార్డులు అవార్డులు ప్రతినెలా ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. మరియు సిబ్బంది ఇచ్చిన బాధ్యతల పరంగా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది యొక్క వివరాలు, వారు నిర్వహిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. ఫిర్యాది దారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకుని తక్షణ సేవలు అందించాలన్నారు. రౌడీలు, కేడీలు, సస్పెక్ట్స్ సంఘ విద్రోహ శక్తులపై నిరంతరం నిఘా ఉంచి, వారి కదలికలను గమనించాలని, చెడు ప్రవర్తన కలిగిన వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. ప్రజల రక్షణ గురించి ఎల్లవేళలా అందుబాటులో ఉంది మెరుగైన సేవలు అందించాలన్నారు, సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందరికీ తెలిసి ఉండాలన్నారు. అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి క్రైమ్ రేటు తగ్గించాలన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇంస్టిగేషన్ ఉండాలని కేసులలో శిక్షణ శాతం పెంచాలని సూచించారు. అధికారులు సిబ్బంది ప్రొయాక్టివ్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని. పోలీస్ అధికారులకు సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉంటే హెచ్ఆర్ఎంఎస్ గ్రీవెన్స్ సెల్ ద్వారా పంపించాలని సూచించారు. అనంతరం సబ్ డివిజన్ ఆఫీసు యొక్క రికార్డ్స్ కూడా పరిశీలించటం జరిగింది, గ్రేవ్ కేసుల వివరాలు, ఫోక్సో కేసుల వివరాలు వాటి రికార్డ్స్ పరిశీలించి తగు సూచనలు చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పి పోలీస్ అధికారులతో కలిసి మొక్కలు నీరు పోశారు. ఈ కార్యక్రమంలో రాజేష్ మీన ఐపిఎస్, నిర్మల్ రూరల్ సర్కిల్ ఇనస్పెక్టర్ కృష్ణ, ఎస్ఐ లింబాద్రీ మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కమిషర్ వినతి



**చట్టం, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, వేతన సవరణ చేసి కనీస వేతనాలు 26వేలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్, రాజన్న సిరిసిల్ల జిల్లా ఏఐటీయూసీ అనుబంధం ఆధ్వర్యంలో వేములవాడ మున్సిపల్ కమిషర్ కి మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఉద్యోగులకు, కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వమే వేతనాలు ట్రెజరీ ద్వారా ఇవ్వాలని, వేతనాలు పెంచే వరకు తాత్కాలిక భృతి కింద 4 వేల రూపాయలు అదనంగా ఇవ్వాలని అన్నారు. జి.ఓ నెంబర్ 60 ప్రకారం పెంచిన వేతనంలోని బకాయిలు 3 నెలలవి చెల్లించాలని, వేతన సవరణ కాలం 2022 జులై తో ముగిసినందున వెంటనే వేతన సవరణ చేయాలని, కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని కొరారు. మున్సిపల్ కార్మికులు ప్రమాదవశాత్తు చనిపోతే 25 లక్షలు ఇవ్వాలని, 60 సంవత్సరాల వయసు దాటిన ఔట్ సోర్సింగ్ కార్మికులకు పదవీ విరమణ జరిగితే 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, వేములవాడ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందిందని, అంతే కాకుండా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ రాజ రాజేశ్వర స్వామిని దర్శించుకోవడానికి భక్తులు అదిక సంఖ్యలో భక్తులు వస్తుంటారు. అంతే కాకుండా భవన నిర్మాణాలు, అపార్టుమెంట్స్, సత్రములు, రెస్టారెంట్లు, హోటల్స్, విపరీతంగా పెరుగుతున్న తరుణంలో వ్యర్థ పదార్థా వలన చెత్త విపరీతంగా పెరుగుతోంది. అందువలన ఇప్పుడున్న సిబ్బంది కంటే అధికంగా పారిశుధ్య కార్మికులను పెంచాలని కోరారు. ప్రతి కార్మికుని పిఎఫ్ లెక్కలు 6 నెలలకొకసారి నోటీస్ బోర్డులో పెట్టాలని, మున్సిపల్ కార్మికులు, ఉద్యోగులకు బట్టలు, కుట్టుకూలీలు, చెప్పులు, నూనెలు, సబ్బులు, చీపురు కట్టలు, ఎలక్ట్రీషియన్ పనిముట్లు వెంటనే ఇవ్వాలన్నారు. ప్రతి కార్మికునికి మున్సిపల్ వారే భీమా పతకం అమలు చేయాలని, ప్రతి 3 సంవత్సరాలకు ఒక సారి మున్సిపల్ వారే ఆరోగ్య పరీక్షలు చేయించాలని, పర్మినెంట్ కార్మికులకు ఇవ్వవలసిన డిఏ వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కదారి.రాములు, పి.మల్లేశం, ఎం.రాజయ్య, దుర్గయ్య, ఎస్.మల్లయ్య, బి.లక్ష్మిరాజం, చంద్రయ్య, ఎస్.రాజు, జి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## 59 కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

- **పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేసిన బీజేఎల్పీ నేత**
- **ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి**



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** నిర్మల్ జిల్లా వివిధ మండలాలతో పాటు, సోన్ మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ సమగ్ర శిక్షా అభియాన్ నిధులు రూ.4.15 కోట్ల (4కోట్ల 15లక్షల రూపాయలతో) నిర్మించిన కస్తూర్బా గాంధి బాలికా విద్యాలయం (కెజీబీవీ) నూతన భవన ప్రారంతో పాటు, కేంద్ర ప్రభుత్వ ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ .49.75 లక్షలతో కేజీబీవీ భవన ప్రహారిగోడ నిర్మాణానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. అనంతరం లక్ష్మణ్ చందా మండల కేంద్రంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ భవన నిర్మాణ పనులకు భూమి పూజ చేసారు. నేరుగా సిసి రోడ్డు నిర్మాణ పనులకు అదేవిధంగా గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేశారు. అనంతరం సోన్ మండలానికి చెందిన 59 మంది బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో పెళ్ళైన ఆడబిడ్డలకు లక్ష రూ.లతో పాటు, తులం బంగారం ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, DE తుకారాం, మండల పార్టీ అధ్యక్షులు మార గంగారెడ్డి, మాజీ ఎంపీపీలు సరికెల గంగన్న, హరీష్ రెడ్డి, నాయకులు నరేష్,అశోక్, సాగర్, నర్సయ్య, శ్రీనివాస్, రాజేశ్వర్, సంతోష్, నాగయ్య, రాము, సత్యనారాయణ గౌడ్, భూపాల్ రెడ్డి, చిన్నయ్య, మాజీ ఎంపీపీ రమేష్, సరికెల గంగన్న, మాజీ సర్పంచ్ ముత్యం రెడ్డి, రమేష్, సాయినాథ్, నవీన్, అమృత్, పోశెట్టి, గంగయ్య, భూమేష్, గోవర్ధన్, రాజు, ముత్యం, హైమద్, మనోహర్, కలీం, తాసిల్దార్ మల్లేష్, మహిపాల్, నర్సారెడ్డి, రమేష్ రెడ్డి, సాయినాథ్, సవీన్, అమృత్, పొషెట్టి, గంగయ్య, భూమెష్ , గోవర్ధన్, రాజు, ముత్యం, హైమద్ మనోహర్, తాసిల్దార్ మల్లేష్, ఎంపీవో ఖలీం, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరాలు

- **జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరాలు**



**చట్టం నిర్మల్ ప్రతినిధి :** వేసవికాలం దృశ్య తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి ఆదేశాల మేరకునిర్మల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయంలో ప్రతి మంగళవారం, బుధవారం జిల్లా అధికారులతో పాటు సిబ్బందికి ప్రత్యేకంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి వారికి సంబంధించిన వ్యాధుల పట్ల తెలుపాలని ఏవైనా వ్యాధులకు గురైై ఉన్నవారు క్యాంపులో వైద్యులు వారికి సమాధానం ఇస్తూ అదనపు వైద్యం కోసం ఎక్కడ వెళ్లాలి అని సూచనలు కూడా అందించాలని వైద్యులతో పాటు అధికారులకు నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు

## సిద్దిపేటలో పెద్ద ఎత్తున కోటి తలంబ్రాల దీక్ష

- **200 మంది భక్తులు గోటితో వడ్లను ఓలిచారు -**
- **రామయ్య కళ్యానానికి మా తలంబ్రాలు మా అదృష్టం -**
- **అద్భుత కార్యక్రమం చేపట్టిన రామకోటి రామరాజును సన్మానించారు -**



**చట్టం, సిద్ధిపేట (దుబ్బాక):** శ్రీరామకోటి భక్త సమాజం చేస్తున్న గత 26 సంవత్సరాల ఆధ్యాత్మిక కృషిని గుర్తించి భద్రాచల దేవస్థాన గోటి తలంబ్రాల కార్యక్రమాన్ని ముచ్చటగా మూడో సారి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజుకు 250కిలోల వడ్లను అందించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రామకోటి రామరాజు గ్రామ, గ్రామాన తిరిగి లక్షల మంది భక్తులచే గోటి తలంబ్రాలు ఓలిపిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం నాడు సిద్దిపేటలోని గణేష్ నగర్ లోని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో కోటి తలంబ్రాల దీక్ష ఘనంగా నిర్వహించారు. ఇందులో 200 మంది భక్తులు పాల్గొని రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను ఓలిచి రామకోటి రామరాజుకి అక్కడే అందజేసి రామభక్తిని చాటుకున్నారు. మేము భద్రాచలం వెళ్ళలేకున్న మా తలంబ్రాలు వెళ్లడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి అద్భుత అవకాశం కల్పించినందుకు భక్తులు రామకోటి రామరాజును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రతినిధులు పెందోటి శ్రీనివాస్, చంద్రమౌళి, రవి, వెంకటేష్, అర్చకులు వెంకటరమణచారి, సీతారామాంజనేయ సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించండి

- **జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** నిర్మల్ జిల్లాలోని ఆయా మండలాలో వేసవిలో రైతులకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. మంగళవారం కడెం మండలం కొత్తమద్దిపడగ గ్రామ శివారు పంట పొలాలను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు సాగు చేసిన పంటలకు సంబంధించి వివరాలను రైతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రైతులు సాగు చేసిన పంటలకు కడెం ప్రాజెక్టు సదర్మాట్ కాలువ ద్వారా చివరి ఆయకట్టు వరకు అవసరమైన మేరకు నీటిని అందిస్తామని తెలిపారు. సాగునీటి విషయంలో రైతులు ఎవరు ఆందోళన చెందనవసరం లేదన్నారు. ప్రతి పంట పొలానికి ఏప్రిల్ చివరినాటికీ సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, నీటిపారుదల శాఖ ఈఈ విట్టల్, తహసిల్దార్ ప్రభాకర్, ఎంపీడీవో అరుణ, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా లేనిదే సృష్టి లేదు

- **నేడు అన్ని రంగాల్లో ముందుంటున్న మహిళలు : ఐసిడిఎస్ సూపర్వైజర్ వాణి**



**చట్టం న్యూస్ నస్రుల్లాబాద్ :** మహిళా దినోత్సవంను పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండలం,సంఘం గ్రామంలో నెహ్రూ యువ కేంద్రం సేవా సంఘం ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నెహ్రూ యువ కేంద్రం, వారు, ప్రతి సంవత్సరం గర్భిణీ మహిళలకు సామూహిక సీమంతాలు కార్యక్రమాన్ని నిర్వహిస్తానని సునీల్ రాథోడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐసిడిఎస్ సూపర్వైజర్ వాణి మాట్లాడుతూ ఒకనాడు వంటింటికి మాత్రమే పరిమితమైన, పరిస్థితి నుండి నేటి సమాజంలో, మహిళలు అన్ని రంగాల్లోకి ముందు వర్షాల్లో అంటున్నారని, గర్భిణీలు బాలింతలు పౌష్టిక ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడంలో ప్రధాన పాత్ర పోషించాలి అన్నారు, అనంతరం, సేవా సంఘ ఫ్రెండ్ యూత్ సభ్యులు, సునీల్ రాథోడ్ మాట్లాడుతూ మహిళ లేనిదే సృష్టి లేదు కావున మహిళలను సమానంగా గౌరవించుకోవడం మన ధర్మం అన్నారు. గర్భిణీ మహిళలకు సీమంతాలు నిర్వహించి గర్భిణీలకు పిల్లల పోషణను నిరంతరం పర్యవేక్షిస్తున్న, సందర్భంగా అంగన్వాడీ టీచర్లకు, ఆశ వర్కర్లకు, మహిళా దినోత్సవం పురస్కరించుకొని, ఘనంగా సన్మానించారు. సన్మానించడం అనునిత్యం వారు పిల్లలు పోషణ గర్భిణీల పర్యవేక్షిస్తూ గ్రామ అభివృద్ధికి సేవలందిస్తున్న వారిని గుర్తించి గౌరవించుకోవడం మన బాధ్యతని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సంఘం ఫ్రెండ్స్ యూత్ సభ్యులు అంగన్వాడి టీచర్స్, లలిత కవిత ,జుబేదా, ఆశా వర్కర్ అక్షయ, మహిళలు తదితరులు పాల్గొన్నారు,

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక
CHATTAM NEWS
@ChattamTV
బుధవారం
12.03.2025


# మార్చి 15 నుండి ప్రారంభం కానున్న డాక్టర్ అంబేద్కర్ జ్ఞాన దీక్షలు..

- **జ్ఞాన దీక్షలో పాల్గొనేవారు తమ పేర్లను నమోదు చేసుకోండి**
- **నిర్మల్ బుద్ధ విహార ప్రధాన కార్యదర్శి మధుకర్ మునీశ్వర్**




**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** డా: అంబేద్కర్ జ్ఞాన దీక్ష స్వీకరణ మనందరి బాధ్యత కూడ...

సృష్టి రహస్యాన్ని ఛేదించేది జ్ఞానం. మూఢత్వాన్ని ఎదిరించేది జ్ఞానం. అన్యాయం, అక్రమాలు, అసమానతలపై తిరుగుబాటు చేసేది జ్ఞానం .బహుజనులలో జ్ఞాన జ్యోతులు వెలిగించి వారిని చైతన్యవంతులుగా మార్చింది జ్ఞానం. జ్యోతిబాపూలే నుంచి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వరకు ఈ జ్ఞాన ఆయుధాన్ని చేతపట్టుకునే తరతరాలుగా బహుజనులు ఎదుర్కొంటున్న అన్యాయాలు, అక్రమాలు, సామాజిక అసమానతల పై తిరుగుబాటు చేసి సమాజంలోని బహుజనులను చైతన్య పరిచారు. ఈ జ్ఞాన ఆయుధం తోనే విద్య ఉద్యోగ రాజకీయ అధికారాలను సాధించి పెట్టారు. వారి పోరాట పటిమ, వారి త్యాగం, వారి జీవిత చరిత్ర,వారి ఆలోచన విధాలను తెలుసుకోవడం, ప్రచారం చేయడం తద్వార నేటి బహుజన సమాజ యువతను చైతన్యవంతులుగా మారడం లక్ష్యంగా ప్రారంభించబడినది 'డాక్టర్ అంబేద్కర్ జ్ఞాన దీక్ష '.ఈ దీక్ష కాలవ్యవధి ఒక నెల. మార్చి 15 నుంచి ఏప్రిల్ 14 వరకు అనగా మార్చి 15 మాన్యవార్ కాన్షిరాం జయంతితో ప్రారంభమై ఏప్రిల్ 14న డాక్టర్ అంబేద్కర్ జయంతితో ముగుస్తుంది. జ్ఞాన దీక్ష స్వీకరించే విధానం అంబేద్కర్ డా:అంబేద్కర్ జ్ఞాన దీక్ష స్వీకరణ చాల సరళమైన విధానం.ఈ దీక్ష ఒంటరిగా స్వీకరించవచ్చు లేదా సామూహికంగా స్వీకరించవచ్చు. మార్చి 15 ఉదయం కానీ లేదా సాయంత్రం పవిత్ర స్నానం చేసి తమ తమ గ్రామాలలో గల డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్ద గాని లేదా బుద్ధ విహారాలలో గానిలేదా మన ఇండ్లలో మహనీయులకు ధూప దీపాలతో పుష్ప పూజా కార్యక్రమం నిర్వహించాలి. తదనంతరం తాను దీక్ష స్వీకరిస్తున్నట్లు మనసులో తలుచుకొని నీళ్లు కందువాను లేదా పంచశీల కండవను మెడలో వేసుకోవాలి. లేదా అంబేద్కర్ బాటలో నడిచే ఆదర్శవంతులు ఎవరైనా అందుబాటులో ఉంటే వారి ద్వారా కందువను మెడలో వేసుకోవాలి. విహారాలలో స్వీకరిస్తే బంతే గారితో లేదా బుద్ధుని పంచశీలాలు పాటించే ఎవరి ద్వారానైనా భీమ్ దీక్ష స్వీకరించవచ్చు .వీలైతే నెల మొత్తం తెల్లని వస్త్రధారణ చేయడం మంచిది.మనం చేయవలసిన పనులు

స్త్రీ పురుషులు ఎవరైనా ఈ దీక్షనుస్వీకరించవచ్చు. ఈ దీక్షలో ఇటువంటి మూఢ నమ్మకాలు లేవు. జ్ఞాన సమపార్జన చేయడం, మహనీయుల ఆలోచన విధానాన్ని ప్రచారం ఈ దీక్ష ముఖ్య ఉద్దేశం. దీక్షాకాలంలో ఉదయం 5 గంటలకు నిద్రలేచి స్నానాలు ముగించుకొని మన బహుజన ఆదర్శులైన బుద్ధుడు, పూలే, అంబేద్కర్, మాత రమా,సాహిత్రి బాయి పూలే మొదలగు వారి చిత్రపటాలకు పూలు సమర్పించాలి. ఆ తర్వాత వారి జీవిత చరిత్రను గాని వారి రచనలు గాని ఒక గంట చదవాలి. పుస్తకాలు లేని వారు మొబైల్ ఫోన్లలో వారి గురించి తెలుసుకోవాలి.తర్వాత దినమంతా వారి వారి పనులలో నిమగ్నం అవ్వాలి. సాయంత్రం 6 గంటలకు మళ్ళీ మహనీయులకు చిత్రపటాలకు పూజించి మహనీయుల జీవిత చరిత్రలు రచనలు, దేశ చరిత్ర, రాజ్యాంగం చదవాలి. వీలైతే గ్రామాల్లోని కూడలులలో, విహారాలలో అంబేద్కర్, విగ్రహాల దగ్గర సమాజంలోని యువకులను, సమాజాన్ని ప్రోగు చేసి మహనీయుల చరిత్రలు వారికి వినిపించాలి. రెండు ఈ నెల కాలంలో భీమ్ దీక్ష పరులు మద్యము మాంస హారాలకు దూరంగా ఉండాలి .సాధారణ భోజనాన్ని ఉదయం సాయంత్రం పూజా కార్యక్రమం అనంతరం స్వీకరించాలి. రోజుకు రెండు సార్లు భోజనం చేయాలి. వీలైతే తెల్లని వస్త్రధారణ, మెడలో వీలైతే నెల మొత్తం ధరించాలి. భీమ్ దీక్ష స్వీకర్తలు బృందాలుగా గ్రామ సందర్శనలు చేసి బహుజన నాయకుల చరిత్రలను మన వారికి బోధించాలి.ఎవరైనా భీమ్ దీక్ష పరులకు తమకు అనుకూలంగా ఉన్న రోజు అన్నదానం చేయవచ్చు.

**భీమ్ దీక్షను ఎందుకు స్వీకరించాలి ?**

పశువులకంటే హీనమైన రోజులు గడిపిన కాలంలో మన కోసం ఏ దేవుడు ఏం చేయలేదు. నేడు మనం ఉన్నత జీవితాలను గడుపుతున్నామంటే ఆ బహుజన మహనీయుల త్యాగాలే కారణం. కాబట్టి ఆ మహనీయుల త్యాగాలు తెలుసుకొని వారి త్యాగాలు స్మరించుకోవడానికి, వారి చూపించిన మార్గాన్ని తెలుసుకొని ఆ మార్గంలో నడిచి చైతన్యవంతమైన జాతిగా మారడానికి, అంబేద్కర్ జ్ఞాన దీక్షలు సహకరిస్తాయి. కావున బహుజనులు, అంబేద్కర్ వారసులు బుద్ధ ఉపాసిక ఉపాసకులు ఈనెల 15 నుంచి ప్రారంభమయ్యే జ్ఞాన దీక్షలకు సిద్ధం కండి. స్వీకరించండి. భీమ్ దీక్షను స్వీకరించి మహనీయుల ఆశయ సాధనలో మీ వంతు పాలుపంచుకోండి .వారి అడుగుజాడలలో నడవండి.గత ఐదు సంవత్సరాల నుండి నిర్మల్ బుద్ధ విహార్ కమిటి నాయకత్వాన నడుస్తున ఈ కార్యక్రమం అనేక మందిని చైతన్యం చేసింది ఈనెల 15న నిర్మల్ బుద్ధ విహార్ లో జరిగే సామూహిక జ్ఞాన దీక్ష కార్యక్రమంలో పాల్గొనే వారు క్రింది ఫోన్ నెంబర్ కు సంప్రదించగలరు. లేదా దీక్ష గురించి తెలుకోవాలనుకునే వారు క్రింది మొబైల్ నెంబర్ కు కాల్ చేయగలరు.

**9963043490 మధుకర్ మునేశ్వర్**
**నిర్మల్ బుద్ధ విహార్ ప్రధాన కార్యదర్శి ఒక ప్రకటనలో పేర్కొన్నారు**

# ధర్పల్లి లో ఎండిన పొలాలను పరిశీలించిన కలెక్టర్



**చట్టం ధర్పల్లి.** ధర్పల్లి మండల కేంద్రంలో మంగళవారం జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జిల్లా, మండల, వ్యవసాయ అధికారులు గ్రామ రైతులతో కలిసి ఎండిపోయిన పంటలను పరిశీలించారు. ఆయకట్టు ,బోరు బావుల పరిధిలో ఎన్ని ఎకరాల పంటలను వేశారో వ్యవసాయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పంటలు ఎండిపోవడానికి గల ప్రధాన కారణాన్ని రైతులను అడిగి తెలుసుకున్నారు భూగర్భ జలాలు అడుగంటి పోవడంతోనే పంటలు ఎండిపోయినట్లు రైతులు తెలిపారు. ఎండిపోతున్న పంటలకు సాగునీరు అందించేందుకు వీలుగా ప్రత్యామ్నాయ మార్గాలు ఉంటే అన్వేషించాలని అధికారులను ఆదేశించారు. రాబోయే వేసంగిలో సాగునీరు లభ్యతను బట్టి రైతులు పంటలు వేసుకునేలా రైతులను చైతన్యపరచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఏ, ఎం ఏ ఓ .వెంకటేష్ వ్యవసాయ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి మాదిగలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** ఎస్సీ వర్గీకరణ చట్టం అమలు తర్వాతే గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 ఉద్యోగ నియామక ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు షాద్‌నగర్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట రెండో రోజు రిలే నిరాహార దీక్షలు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ళ నరసింహ మాదిగ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తి చేయకుండా గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 ఉద్యోగ నియామకాలకు నోటిఫికేషన్ జారీ చేసి మాదిగల జీవితాలతో చెలగాటం ఆడుతోంది" అని తీవ్రంగా ఖండించారు. ఆగస్టు 1న సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణపై ఇచ్చిన తీర్పును స్వాగతించినప్పటికీ, వర్గీకరణ చట్టాన్ని అమలు చేయకుండా పాత నోటిఫికేషన్ల ప్రకారం ఉద్యోగ ఫలితాలు విడుదల చేయడం మాదిగలను మోసం చేయడమేనని తెలిపారు.డా. షమిం అక్తర్ గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏక సభ్య కమిషన్ రిపోర్ట్ ను తీసుకొచ్చినప్పటికీ, ఇప్పటికీ వర్గీకరణ చట్టాన్ని అమలు చేయకపోవడం ప్రభుత్వం కుట్రపూరిత వైఖరికి నిదర్శనం అని నరసింహ మాదిగ ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీలో మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని, వెంటనే వర్గీకరణ చట్టాన్ని అమలు చేసి, కొత్త ఉద్యోగ నియామకాలను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో చెన్నగాళ్ళ శ్రవణ్ కుమార్ మాదిగ, ఎంఎస్పీ నాయకులు నాగభూషణం మాదిగ (ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జ్), ఎర్రోళ్ల సురేష్ మాదిగ (ఎంఎస్ఎఫ్ తాలూకా నాయకులు), బొబ్బిలి పాండు మాదిగ (ఎమ్మార్పీఎస్ తాలూకా నాయకులు), జాంగరి రమేష్ మాదిగ, నర్కుంట మహేందర్ మాదిగ, ఎంక్కపల్లి సుదర్శన్ మాదిగ, సంగెం శ్రీనివాస మాదిగ, సురేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సతీమణి అర్చన పుట్టినరోజు

- **ప్రభుత్వ హాస్పిటల్ లో పండ్ల పంపిణీ చేసిన కాంగ్రెస్ శ్రేణులు**




**చట్టం బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మండల కేంద్రంలో మన ప్రియతమ నేత జుక్కల్ శాసనసభ్యుల సతీమణి అర్చన మేడం పుట్టినరోజు సందర్భంగా బిచ్కుంద ప్రభుత్వ హాస్పిటల్ లో డయాలసిస్ పేషెంట్లకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంగాధర్ డెలికేట్ విఠల్ రెడ్డి కామారెడ్డి జిల్లా యూత్ ఉపాధ్యక్షులు యోగేష్ బిచ్కుంద కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సాయిల్ సెట్ కార్ పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాయిని అశోక్, గోపనపల్లి గంగాధర్ సార్, బొగడ మీద సాయిలు, మైనార్టీ నాయకులు కలీం, సావేద్, అజీమ్ పటేల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో నిజాం షుగర్ ఫ్యాక్టరీ చెరుకు రైతుల మహాధర్నా




**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిజాం షుగర్ ఫ్యాక్టరీ చెరుకు రైతుల మహాధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, డాక్టర్ రఘు మాట్లాడుతూ... గత 15 సంవత్సరాలుగా చెరుకు రైతులకు ఉపాధి లేకుండా పోయిందని దానితోపాటు వేలమంది కార్మికులకు ఉపాధి కోల్పోయారని ఇప్పటికి చుట్టుపక్కల గ్రామాల రైతులు షుగర్ ఫ్యాక్టరీ తెరవక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇకనైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం చక్కర కర్మాగారం (నిజాం షుగర్ ఫ్యాక్టరీ) తెరిపించి రైతులను ఆదుకోవాలని లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు అధికార పార్టీ నేతలను రోడ్డుమీద తిరగనిచ్చే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు,రుద్ర శ్రీనివాస్, వడ్డేపల్లి శ్రీనివాస్, ఏలేటి నరేందర్ రెడ్డి, సుఖేందర్ గౌడ్, గుంటుక సదాశివ్, డాక్టర్ తిరుపతి రెడ్డి, కోరుట్ల పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్, సుధవేణి మహేష్, ఇట్యాల నవీన్ కుమార్, చెట్లపల్లి సాగర్, మాడవేణి నరేష్, ఉరుమడ్ల చరణ్, ఓల్లోజీ నగేష్, కలాల సాయిచంద్, తోట రాజేశం, చెట్ పల్లి ఓంప్రకాష్, ఉప్పులుటీ రాఘవులు, రాధారపు సత్యనారాయణ, మిట్టపల్లి నారాయణ, పంబాల అజయ్, వివిధ మండలాల అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు కార్యకర్తలు చెరుకు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంబీఏ ఎంసీఏ కోర్సులను ప్రవేశపెట్టాలి..



(**చట్టం కామారెడ్డి ప్రతినిధి**) విద్యార్థి సేన ఆధ్వర్యంలో కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎంబీఏ మరియు ఎంసీఏ కోర్సులను ప్రవేశపెట్టాలని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాల కిష్ట రెడ్డి కి సోమవారం హైదరాబాద్ లో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు కొత్మీర్కర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఈ కోర్సులు అందుబాటులో లేకపోవడం వలన విద్యార్థులు ఇతర నగరాలకు లేదా దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని, దీనితో ఆర్థిక భారం పెరిగి పోతుందని అన్నారు అలాగే, ఎంబీఏ మరియు ఎంసీఏ కోర్సుల మార్కెట్ లో ఉన్న డిమాండ్ ను గుర్తిస్తూ, ఈ కోర్సులు విద్యార్థులకు సమర్థవంతమైన ప్రొఫెషనల్ నైపుణ్యాలు అందిస్తాయని, ఇవి వారికి ఉత్తమ ఉపాధి అవకాశాలు కల్పిస్తాయని తెలిపారు. ప్రస్తుత మార్కెట్ లో ఈ కోర్సులు పూర్తి చేసిన వారు మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి టెక్నాలజీ, మేనేజ్‌మెంట్, కమ్యూనికేషన్, అనలిటికల్ స్కిల్స్ వంటి నైపుణ్యాలు ఉన్నాయి. ఈ కోర్సులను కామారెడ్డి జిల్లా కేంద్రంలో అందుబాటులో ఉంచడం, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతం నుండి వచ్చిన విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరమవుతుంది అన్నారు విద్యార్థుల సమస్యను దృష్టిలో పెట్టుకొని వెంటనే ఎంబీఏ ఎంసీఏ కోర్సులను ప్రవేశపెట్టాలని కోరారు . ఈ కార్యక్రమంలో విద్యార్థి సేన నాయకులు పవన్, సురేష్, ప్రసాద్, రిషబ్, వంశీ తదితరులు పాల్గొన్నారు


# విద్యార్థి ఆత్మహత్య



**చట్టం కామారెడ్డి ప్రతినిధి** ఇటీవల దుబాయిలో న్యూజిలాండ్, ఇండియాతో జరిగిన ఛాంపియన్ ట్రోఫీ క్రికెట్ ఫైనల్ మ్యాచ్ లో విరాట్ కోహ్లి సరిగా ఆడలేదని మనస్థాపం చెందిన పదో తరగతి చదివే క్రికెట్ ప్రేమికుడు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.ఈ సంఘటన కామారెడ్డి జిల్లా గర్గుల్ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న పల్లపు శరత్ కుమార్ (16) అనే విద్యార్థికి క్రికెట్ అంటేఅభిమానం ఎక్కువ. క్రికెట్ మీద ఉన్న అభిమానంతో అతను ఇటీవల జిల్లా జట్టు తరపున అండర్ 16 విభాగంలో హైదరాబాద్ లో జరిగిన క్రికెట్ మ్యాచ్ లో కూడా ఆడి గెలుపొంది వచ్చినట్లుగా తెలిపారు. ఛాంపియన్ ట్రోఫీ ఇండియా గెలిచినప్పటికీ ఫైనల్ మ్యాచ్ లో మాత్రం విరాట్ కోహ్లి కేవలం ఒకే ఒక్క పరుగు చేయడంతో మనస్థాపం చెంది గత మూడు రోజులుగా తనలోనే తాను కుమిలిపోతూ ఉన్నాడని తెలిపారు. కాగా కుటుంబీకులు మాత్రం శరత్ కుమార్ గత కొద్ది రోజులుగా కడుపు నొప్పితో బాధపడుతుండేవాడని, ఆ బాధ భరించలేక ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య పాల్పడినట్లు ఫిర్యాదు చేసినట్లు దేవునిపల్లి ఎస్సై రాజు తెలిపారు.

# తప్పకుండా పిల్లలకు అలవాటు చేయండి

- **ఎడమ వైపు నిద్ర పోవడం మంచిది ప్రకృతి వైద్యుడు డాక్టర్ "పెంటం స్వామి .**



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** భోజనం చేసిన తర్వాత ఆహారాన్ని పచనం ( జీర్ణం ) చెయ్యటానికి జఠరాగ్ని ప్రదీప్తమవుతుంది . మెదటగా మెదడు లోని రక్తం , తర్వాత ఇతర అవయవాల్లోని రక్తమంతా తిన్న ఆహారాన్ని పచనం చేయడానికి పొట్ట భాగానికి చేరుతుంది . అపుడు మెదడు విశ్రాంతిని కోరుకుంటుంది . అందు వలన నిద్ర వస్తుంది . నిద్ర పోవడం మంచిది. ఉదయం లేక మధ్యాహ్న భోజనం తర్వాత 30 నుండి 40 నిమిషాల వరకు ఖచ్చితంగా నిద్ర పోవలెను. ఏ కారణం చేతనైనా విశ్రాంతి తీసుకునే అవకాశం లేని వారు కనీసం 10 నిమిషాల పాటు వజ్రాసనం వేయండి . రాత్రి భోజనం తర్వాత వెంటనే నిద్ర పోకూడదు . కనీసం 2 గంటల తర్వాత నిద్ర పోవాలి . మీరు వెంటనే నిద్ర పోవడం వలన డయాబెటీస్ , హార్ట్ ఎటాక్ వచ్చే ప్రమాదముంది .

**పడుకునే విధానం :----**

ఎడమ ప్రక్కకు తిరిగి , ఎడమ చెయ్యి క్రిందకు వచ్చే విధంగా పడుకొని విశ్రమించాలి . దీనిని వామ కుక్షి అవస్థలో విశ్రమించటం అంటారు . మన శరీరంలో సూర్యనాడి , చంద్ర నాడి మరియు మధ్యనాడి అనే మూడు నాడులున్నాయి . సూర్యనాడి భోజనాన్ని జీర్ణం చెయ్యటానికి పనికొస్తుంది . ఈ సూర్య నాడి ఎడమ వైపు తిరిగి పడుకుంటే చక్కగా పని చేస్తుంది . మీరు అలసత్వానికి గురైయినపుడు , ఇలా ఎడమ వైపున తిరిగి పడుకొనుట వలన అలసత్వం తొలగి పోతుంది . మిగతా రోజంతా ఉత్సాహంగా పనులు చేసుకుంటారు .

**ప్రయోజనాలు ( Benefits ) :--**

1 . గురక తగ్గి పోవును .
2. గర్భిణీ స్త్రీలకు మంచి రక్త ప్రసరణ జరుగుతుంది . గర్భాశయంకు , కడుపులోని పిండమునకు మరియు మూత్ర పిండాలకు చక్కని రక్త ప్రసరణ జరుగును . వెన్ను నొప్పి , వీపు నొప్పుల నుండి ఉపశమనం కలుగును . 3 . భోజనం తర్వాత జరిగే జీర్ణక్రియలో సహాయ పడుతుంది .
4 . వీపు , మెడ నొప్పులున్నవారు ఉపశమనం పొందెదరు .
5 . శరీరంలో వున్న విషాలని , వ్యర్ధ పదార్ధలని తొలగించే రసాయనాలకు తోడ్పడుతుంది .
6 . తీవ్రమైన అనారోగ్యానికి కారణమైన విష పదార్థాలు బయటికి నెట్టి వేయ బడును .
7 . కాలేయం మరియు మూత్ర పిండాలు సక్రమంగా పని చేస్తాయి .
8 . జీర్ణ ప్రక్రియ సక్రమంగా జరుగును .
9 . గుండెకు శ్రమ తగ్గి సక్రమంగా పని చేయును .
10 . గుండెలోని మంటను నిరోధిస్తుంది . కడుపులోని ఆమ్లాలు శాంతిస్తాయి .
11 . ఉదయం అలసట లేకుండా ఉత్సాహంగా వుంటారు .
12 . కొవ్వు పదార్ధాలు సులభంగా జీర్ణం అవుతాయి .
13 . మెదడు చురుకుగా పని చేస్తుంది .
14 . పార్కిన్సన్ మరియు అల్జీమర్ వ్యాధులను కంట్రోలు చేస్తుంది .
15 . ఆయుర్వేధం ప్రకారం

ఎడమ వైపున తిరిగి పడుకొనే విధానం చాలా ఉత్తమమైన పద్ధతి. ప్రతి ఒక్కరు వారి వారి పద్ధతులలో నిద్రపోతారు . కావున వెంటనే మీరు మీ పద్ధతిని మార్చుకోవాలంటే చాలా కష్టం . కాని మీరు మీ ఆరోగ్యం కొరకు కొద్దిగా ప్రయత్నం చేస్తే మార్పు చేసుకోవచ్చును . ఎడమ వైపు తిరిగి పడుకొనిన యెడల , మీ శరీరంలో కలిగే మార్పులను ప్రతి రోజు మీరు గమనించ వచ్చును . మీరు ఈ చిన్న మార్పుని చేసుకొని సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందండి. గమనిక : తల తూర్పు వైపు పెట్టి పడుకోవాలి . కుదరకపోతే దక్షిణం వైపు తలపెట్టి పడుకోవాలి . ఉత్తరం వైపు తలపెట్టి v పడుకోకూడదు . చదువు కునేందుకు , ఏదైనా అభ్యాసానికి ఉత్తర దిశ మంచిది .

# R & B అధికారులతో సమీక్షా నిర్వహించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**చట్టం నిజామాబాద్ ప్రతినిధి :** సుభాష్ నగర్ అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో R & B అధికారులతో అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ సమీక్షా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు TUFIDC కింద డివిజన్ కి కోటి రూపాయల చొప్పున మంజూరు అయినా నిధుల పెండింగ్ విషయం గతంలో పలు మార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు.
రాష్ట్ర ప్రభుత్వం, ఇంచార్జి మంత్రి స్పందించి 2023 మార్చ్ పెండింగ్ లో ఉన్న TUFIDC లో 38 కోట్ల రూపాయలు కార్పొరేషన్ లో డివిజన్ల అభివృద్ధికి మంజూరు చేయడం జరిగిందన్నారు.
TUFIDC కింద విడుదల అయినా నిధులను డివిజన్లో రోడ్స్, డ్రైనేజీ పనులు పక్షికంగా, అసంపూర్తిగా జరిగిన పనులను పూర్తి చేయాలనీ అధికారులకు సూచించడం జరిగిందన్నారు.
కాంట్రాక్టర్లు పనులు నాణ్యతతో చేపట్టాలని, వీలైనంత త్వరగా పనులు పూర్తి చేసి ప్రజా ఉపయోగం లోకి తీసుకురావాలని సూచించారు. అధికారులు, కాంట్రాక్టర్లు చిత్తశుద్ధితో పని చేయాలనీ అన్నారు.
నగరంలో రోడ్ మరమ్మతులు జరగడం లేదని గుంతలు పడ్డ రోడ్లతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు, నగరంలో గుంతలు పుడ్చాలని అదేశించారు.
ఈ కార్యక్రమంలో R&B EE శ్రీమాన్ నారాయణ, DE ప్రవీణ్, మునిసిపల్ DE రషీద్, కాంట్రాక్టర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింబయాసిస్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ కళాశాలలో విద్యార్థి మృతి ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలి

- **ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ డిమాండ్**



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** నందిగామ మండల పరిధిలోని సింబయాసిస్ ఇంటర్నేషనల్ కళాశాలలో ఢిల్లీకి చెందిన షేక్ బిగ్ బాస్ లా మూడో సంవత్సరం విద్యార్థి అనుమానాస్పద స్థితిలో బాత్రూంలో మృతిచెందడం తీవ్ర కలకలం రేపుతోంది. ఈ ఘటనపై విద్యార్థి తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ పిల్లల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆశించి లక్షల రూపాయలు వెచ్చించి కార్పొరేట్ విద్యాసంస్థలలో చేర్పిస్తే... చివరకు మృతిచెందడం తల్లిదండ్రులను తీవ్ర నిరాశకు గురిచేసిందని బాధిత కుటుంబ సభ్యులు, విద్యార్థి సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి.ఈ ఘటనపై ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ స్పందిస్తూ, విద్యార్థి మృతికి గల అసలు కారణాలను వెలికితీసేలా సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. మాదకద్రవ్యాలు, డ్రగ్స్ వంటి అనుచిత అలవాట్లే విద్యార్థి మృతికి కారణమై ఉండొచ్చని పలు ఆరోపణలు విన్నవించామని, ఈ అంశంపై పోలీసులు పర్యవేక్షణ పెంచాలని ఆకాష్ నాయక్ కోరారు.విద్యార్థి మృతిపై న్యాయం జరిగే వరకు నిరసన చేపట్టేలా సిద్ధంగా ఉన్నామని ఆకాష్ నాయక్ హెచ్చరించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, కాలేజీ యాజమాన్యం విద్యార్థుల భద్రతపై నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదని ఆయన స్పష్టం చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సమాచారం. విద్యార్థి కుటుంబానికి న్యాయం జరిగేలా సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలని ఆకాష్ నాయక్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అరుణ్, రాజేష్, రాహుల్, ప్రకాష్, తదితరులు విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

## అధునాతన యంత్రాలతో పారిశుద్ధ్య విభాగం బలోపేతం



**చట్టం రామగుండం:** అధునాతన యంత్రాలతో పారిశుద్ధ్య విభాగాన్ని బలోపేతం చేసి రామగుండంను స్వచ్ఛ నగరం గా తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకుంటున్నట్లు రామగుండం శాసన సభ్యులు ఎం . ఎస్. రాజ్ ఠాకూర్ వెల్లడించారు. పదిహేనవ ఆర్థిక సంఘం నిధులు రూ 76.00 లక్షలతో కొనుగోలు చేసిన రెండు బ్యాక్ హోలోడర్ యంత్రాలు , రూ 4. 70 లక్షలతో కొనుగోలు చేసిన హ్యాండ్ ఫాగింగ్ యంత్రాలను అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ తో కలిసి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర పాలక సంస్థ పై పారిశుద్ధ్య వాహనాల అద్దె భారం పడకుండా సింగరేణి , ఎన్టిపిసి , ఆర్ఎఫ్సిఎల్ , జెన్ కొ తదితర ప్రభుత్వ రంగ సంస్థలు , కేశోరాం సిమెంట్ కంపనీలను భాగస్వాములను చేస్తూ నగర పాలక సంస్థ పారిశుద్ధ్య విభాగానికి అవసరమైన కొత్త యంత్రాలు సరఫరా చేసేలా చర్యలు తీసుకొనున్నట్లు తెలిపారు. నగరాన్ని సుందరంగా తీర్చిద్దేందుకు ప్రణాళికా బద్దంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎస్ ఇ శివానంద్, ఇ ఇ రామన్ సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం, కుమారస్వామి, తాజా మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేష్, ముస్తఫా, కాంట్రాక్టర్లు విశ్వతేజ, మెరుగు రాజేష్, విక్రమ్, నగర పాలక సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



**చట్టం జుక్కల్ :** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని నాగల్ గావ్ గ్రామంలో ఈజీసి నిధుల కింద 5 లక్షలు మంజూరు కావడంతో 111 మీటర్ల సిసి రోడ్ పనులు మంగళవారం నాడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాదవ్ విజయ్ పటేల్ పూజ చేసి కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, గ్రామ ప్రజలు, పాల్గొని జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీ కాంతరావ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా జాదవ్ విజయ్ (బాబా) పటేల్ మాట్లాడుతూ ఇటు గ్రామస్తులు అటు ఎమ్మెల్యే సాయంతో గ్రామ అభివృద్ధి చేసుకుందామని పేర్కొన్నారు.

## మెట్లను యధావిధిగా కొనసాగించాలి

- **తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్ల రాజు**



**చట్టం :శంకరపట్నం :** శంకరపట్నం మండలం కన్నాపూర్.ధర్మారం గ్రామాలలో గ్రామీణ ఉపాధి హామీ పర్యటనలో భాగంగా మంగళవారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్ల రాజు సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామీణ ఉపాధి హామీ పనిలో పని చేస్తున్న మెట్లను యధావిధిగా కొనసాగించాలని వారిని పనిలో తీసుకోవాలని పాత పద్ధతిలో పని చూపియాలని వారికి పారితోషకం అందించాలని పాత బకాయిలు అందించాలని మండల కేంద్రంలోని 20 గ్రామాలలో పనులు కల్పించాలని పని ప్రదేశాలలో పనిచేస్తుండగా ప్రమాదం జరిగితే వారికి ఆర్థిక సహాయం 10 లక్షలు ఇవ్వాలని చట్టంలో ఉన్న విధంగా వసతులు కల్పించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్ల రాజు ప్రభుత్వాన్ని కోరారు మెట్లను పనిలో తీసుకునే వరకు రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## సేంద్రియ ఎరువుల పై రైతులకు అవగాహన

- **అన్నదాతలకు అండగా షణ్ముఖ ఆగ్రోటెక్**
- **సేంద్రియ ఎరువులతో పండించిన పంటలు అధిక దిగుబడి**




**చట్టం గూడూరు :** మహబూబాద్ జిల్లా గూడూరు మండలం సీతానగరం గ్రామంలో షణ్ముఖ ఆగ్రోస్ సంస్థ ఆధ్వర్యంలో రైతు సోదరులకు సేంద్రియ ఎదుగుల పై అవగాహన సదస్సు ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ షణ్ముఖ (చాలా గొప్ప సంస్థ రైతు సోదరులకు గత 14 సంవత్సరాలుగా నాణ్యమైన ఉత్పత్తులు అందిస్తూ అధిక దిగుబడులు సాధించే కృషి చేస్తున్నారని తెలిపారు. పంట సాగులో రసాయనిక ఎరువులు అధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం అవుతున్నాయని పేర్కొన్నారు మరియు రసాయన ఎరువులు వాడడం వల్ల క్రమం క్రమంగా భూమిలో భూసారం తగ్గిపోతున్నది పంట దిగుబడి కూడా తగ్గిపోతున్నది సేంద్రీయ ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులు తగ్గించుకోవచ్చు అన్నారు. మొక్కలకు కావాల్సిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయి అని రైతులకు తెలిపారు. మొక్క ఉత్పత్తులైన వామ్ గోల్డ్ కింగ్ గేమ్కింగ్ జైమ్, వసుధ గ్రాను లెస్, ఈ కార్యక్రమంలో అశోక్ రెడ్డి ఎస్ ఎ ఎం బిఎల్ కె కె ఆ ఎస్ ఓ
గొట్టం నవీన్ డిఎండి పాల్గొన్నారు.

## లెంగి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

- **ఎమ్మెల్యే రాకతో సంతోషం వ్యక్తం చేసిన గిరిజనులు**



**చట్టం గాంధారి :** కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రంలోని జగదాంబ సేవాలాల్ మహారాజ్ గుడి సమీపంలో బంజారా సాంప్రదాయా పండగలలో ఒకటైన హోలీ లెంగి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు. గిరిజనుల సంప్రదాయ దుస్తులను ధరించి నాట్యం చేయడం జరిగింది. దీంతో ఎమ్మెల్యే నాట్యం చేయడంతో గిరిజనులు తమ సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర బంజారా సంఘం అధ్యక్షుడు తన్ సింగ్ మాట్లాడుతూ పిలవగానే ఎమ్మెల్యే వచ్చినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. శివరాత్రి మొదలుకొని 15 రోజులు పాటు ఉపవాసం ఉండడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, గాంధారి మండల మాజీ జెడ్పిటిసి శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, రాష్ట్ర బంజారా సంఘం అధ్యక్షులు తాన్ సింగ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, బంజారా సోదరీ, సోదరీమణులు, తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ నగర్ ప్రభుత్వ పాఠశాలల కన్నా... ఖైదీలను ఉంచే కారాగారాలే నయం



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** యు ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో సిద్దిపేట కేసీఆర్ నగర్ లోని ప్రభుత్వ ప్రైమరీ, ఉర్దూ మరియు ఉన్నత పాఠశాలల సందర్శన...భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ ( యు ఎస్ ఎఫ్ ఐ) సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కేంద్రానికి 3 కిలో మీటర్ల దూరంలో ఉన్న నూతనంగా ఏర్పాటు చేసిన డబుల్ బెడ్ రూమ్ లలో గుండ్ల చెరువు మండల పరిషత్ ప్రైమరీ పాఠశాల మరియు ఉర్దూ పాఠశాల అలాగే అక్కనపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుడిగందుల రవి, చంద్లాపురం మధులు మాట్లాడుతూ ఖైదీలను ఉంచే కారాగారాలన్న వీటికంటే విశాలంగా మరియు వెంటిలేషన్ తో ఉంటుంది కానీ చదువుకునే విద్యార్థులు, రేపటి పౌరులు నేడు చదువుకోవడానికి అష్ట కష్టాలు పడుతున్న పరిస్థితి కెసిఆర్ నగర్లో కనిపిస్తుంది. ప్రైమరీ పాఠశాలలో 150 మంది విద్యార్థులు చదువుతుండగా ఉన్నత పాఠశాలలో హైస్కూల్లో 200 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు కానీ వారికి కేటాయించిన తరగతుల్లో కేవలం 20 మంది మాత్రమే కూర్చోవడానికి సరిపడా స్థలం ఉంది. క్లాస్ రూమ్లలో కనీసం కరెంట్ సప్లై లేదు, ఫ్యాన్లు లేవు, లైట్లు లేవు, బెంచీలు లేవు. అమ్మాయిలకు అరకొర బాత్రూంలు ఉన్నాయి కానీ అబ్బాయిలకు ఒక్క బాత్రూం కూడా లేకపోవడం వల్ల వాళ్లు రోడ్లపైకి వెళ్లే పరిస్థితి నెలకొంది. వర్షం పడ్డ, ఎండ కొట్టినా కూడా బయటే ఉండి మధ్యాహ్న భోజనాన్ని తినే పరిస్థితి వారికి కనీసం రేకులతో నిర్మించిన డైనింగ్ హాల్ లేదు, వంట వండటానికి మధ్యాహ్న భోజన కార్మికులు ఎండలో ఎండుతూ, వానలో తడుస్తూ వంట చేసే పరిస్థితి ఉంది. విద్యార్థులు ఆడుకోవడానికి గ్రౌండ్ లేదు, ఈ పాఠశాలలు పూర్తిగా ప్రజల కోసం కట్టించిన డబుల్ బెడ్ రూమ్ లలో నడుస్తున్నాయి. దీనివల్ల విద్యార్థులు వెంటిలేషన్ లేకపోవడం వల్ల కరెంటు సప్లై కూడా లేకపోవడం వల్ల బోర్డు మీద రాసేవి కూడా కనపడనంత చీకటిగా ఆ రూములు ఉన్నాయి. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ లు కట్టించడానికి నిధులు కేటాయించారు కానీ విద్యార్థుల చదువు కోసం సొంత పాఠశాలలను కట్టించకపోవడం అనేది చాలా బాధాకరం. విద్యార్థులు రావట్లేదని ప్రభుత్వ పాఠశాలను మూసివేయడం ఒక పరిస్థితి అయితే విద్యార్థులు వచ్చినా కూడా ఇందులో కూర్చోవడానికి కూడా స్థలం లేదు అని ఆ విద్యార్థులను వెనక్కి పంపే పరిస్థితి ఈ కేసీఆర్ నగర్ లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో కనబడుతుంది. గతంలో కలెక్టర్, డీఈఓ వచ్చి చూసారు కానీ సరిపడా నిధులు లేకపోవడం వల్ల సొంత భవనాల నిర్మాణం ఇప్పటికీ ప్రారంభం కాలేదు. ఇటువంటి దయానీయమైన, దారుణమైన పరిస్థితుల్లో ప్రభుత్వ విద్యాసంస్థలు నడవడం అనేది రాష్ట్రాన్ని పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి పెద్ద మచ్చగా నిలుస్తుంది కాబట్టి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్, స్థానిక జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ యొక్క విద్యార్థుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని వీలైనంత త్వరగా వారికి సొంతభవనాలను నిర్మిస్తే విద్యార్థుల భవిష్యత్తు బాగుంటుంది లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి రోడ్ల మీదే కూర్చొని చదువుకునే కార్యక్రమాలను చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వినయ్, శ్రావణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బౌద్ధ గాయ క్షేత్రాన్ని కాపాడండి

- **భైంసా లో బౌద్ధుల శాంతియుత ర్యాలీ**
- **ఆర్డీవోకు మెమోరాండం అందజేత**




**చట్టం నిర్మల్ ప్రతినిధి :** ప్రపంచ దేశాలకు శాంతి దూత అయిన పరమ పూజ్యులు గౌతమ బుద్ధుని జన్మస్థలమైన మన భారతదేశం మధ్యప్రదేశ్ రాష్ట్రంలో బౌద్ధ గత కొన్ని దశాబ్దాల కాలం నుండి అతి పురాతనమైన ఆలయం ఉండగా దాన్ని ఇప్పుడున్న కేంద్ర ప్రభుత్వం హిందూ రాజ్యాంగ మార్చాలంటూ క్షేత్రం చుట్టూ వైపుల హిందూమత ప్రచారాలు చేస్తూ అక్కడ శాంతియుతంగా ఉన్న క్షేత్రాన్ని గుర్తుతెలియని వారు బౌద్ధ భిక్షులను కొట్టడం జరిగిందని మంగళవారం భైంసా పట్టణంలోని కొందరు బౌద్ధ గురువులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో భైంసాలో శాంతియుత ర్యాలీ చేపట్టగా నిర్మల్ జిల్లా నుండి సుధీర ప్రాంతాల ద్వారా ఉపసికలు ఉపాసకులు పాల్గొని ర్యాలీని చేపట్టి అనంతరం నరసింహానగర్ డిగ్రీ వద్ద గల బౌద్ధ విహారం వద్ద అందరూ కలిసి నేరుగా ఆర్డీవో కోమల్ రెడ్డికి ప్రత్యేక మెమొరండాన్ని అందించారు. అనంతరం కొందరు బౌద్ధ బిక్షోలు మాట్లాడుతూ గత నెల 12వ తేదీ నుండి శాంతియుత ర్యాలీ నిర్వహించగా కేంద్ర ప్రభుత్వం పోలీసులను పంపించి కాళ్లతో తండడమే కాకుండా బౌద్ధ గురువులను కొట్టడం జరిగిందని ఇది ఎంతవరకు తెలిపారు ఆర్టికల్ 13 ప్రకారం బౌద్ధ గాయ క్షేత్రాన్ని కాపాడుకోవాల్సిన ప్రతి బుద్ధుని సాయం అవసరం ఉందని అన్నారు ముస్లింల కోసం మసీదులు హిందువుల కోసం ప్రతిష్టాత్మక దేవాలయాలు క్రిస్టియన్ల కోసం చర్చిలు ఉండగా బౌద్ధుల కోసం పవిత్ర బౌద్ధ గయ లాంటి అనేక ప్రదేశాలు భారతదేశంలో ఉన్న ఒక మంచి ప్రపంచంలో పర్యటక స్థలం బౌద్ధ గాయాలు ప్రపంచంలో నుండి వీక్షించటానికి శాంతి మార్గం చూపించిన గౌతమ బుద్ధుని క్షేత్రంలో వస్తున్న భక్తులకు అక్కడున్న బౌద్ధ భిక్షులను తరిమి కొట్టడం ద్వారా బౌద్ధులకు ఈ గుడి ఉందని ప్రశ్నించారు తెలంగాణలోనే కాకుండా ప్రతి గ్రామంలో అన్ని రాష్ట్రంలో నుండి భారత దేశంలో బౌద్ధులకు రక్షణ లేకుండా పోయిందని ముఖ్యంగా శాంతికి చిన్నమైన శాంతిదూత గౌతమ బుద్ధుని మార్గం ఎంతో పవిత్రమైనదని కొనియాడు కొందరు మహాయోధులు తమ తమ సందేశాలు పేర్కొంటారు కానీ అక్కడ మాత్రం అన్యాయంగా బౌద్ధ గురువులను వీక్షించడం ఇది బౌద్ధ మతానికి కలంకమని అన్నారు. లేని పక్షంలో గ్రామం నుండి ప్రతి జిల్లా రాష్ట్రం నుండి పెద్ద ఎత్తున ర్యాలీతో మా ధర్నాలు చేస్తామని బౌద్ధ గురువులు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్సీ ఫర్ ఎస్టి రైట్స్ జిల్లా అధ్యక్షులు మై శేఖర్ సాయిలు భారతీయ బౌద్ధమసభ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాగ్ మారే రమేష్ బాబు కామెడీ విటల్ సురేష్ శానే సాహెబ్ రావు డోంగ్రే శంకర్ గంగాధర్ శ్రవణ్ పండిత్ రావు చంద్రి సంత సైనిక్ దళ్ సభ్యులు వివిధ మండలాల అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను పరిష్కరించండి

- **జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఎల్ఆర్ఎస్ (లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్) దరఖాస్తుల పరిష్కారంపై పంచాయతీ, మున్సిపల్ అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారంఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్నవారు ఈ నెల 31వ తేదీలోపు పూర్తి ఫీజు చెల్లిస్తేనే 25 శాతం రాయితీ వర్తిస్తుందని పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 46వేల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటికే అధికారులకు దరఖాస్తుల పరిష్కారం పై అవగాహన, శిక్షణలు అందించడం జరిగిందని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎల్ ఆర్ ఎస్ ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, లోకల్ టీవీ ఛానల్ లలో ప్రచారం నిర్వహించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో టాం టాం నిర్వహించాలని సూచించారు. దరఖాస్తుల పరిష్కారం పై రోజువారి రిపోర్టులను అందజేయాలన్నారు. ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిష్కారం త్వరితగతిన జరిగి, ప్రజలకు లబ్ధి చేకూరేలా చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్, రాజేష్ కుమార్, ఎంపీఓ లు, పంచాయతీ కార్యదర్శులు, టౌన్ ప్లానింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 2 రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంకు..

- **ఉపాధ్యాయులు బిరాధర్ మనోహర్ రావు**



**చట్టం కొల్చారం :** మారుమూల గ్రామంలో జన్మించి ప్రభుత్వ బడిలో విద్యాభ్యాసం చేసినాస్తి విద్యా: సమంచక్షు: విద్యను మించిన కన్నులు లేవు అన్న చందంగా రాసిన ప్రతి ప్రభుత్వ ఉద్యోగంలో మొదటి లేదా రెండవ ర్యాంకు సాధిస్తూఎన్నో ఉద్యోగాలను వదులుకొని ఉపాధ్యాయ వృత్తిని స్వీకరించి విద్యార్థులలో స్ఫూర్తిని నింపి గ్రూప్ 2లో రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంకు, మల్టీ జోనల్ స్థాయిలో మొదటి ర్యాంకును సాధించిన మరియు జూనియర్ లెక్చరర్ గా బుధవారం నాడు ముఖ్యమంత్రిచే అపాయింట్మెంట్ లెటర్ అందుకుంటున్న అపర మేధావి అక్షర దివిటీగా తన విజ్ఞాన కిరణాలను విద్యార్థులకి పంచిన ఆచార్య సూర్యుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అంసాన్ పల్లి సోషల్ ఉపాధ్యాయులు బిరాధర్ మనోహర్ రావుకుపాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

## ప్రమాదవశాత్తు మురుగునీటి కాలువ లో పడి మృతి



**చట్టం రామగుండం కమిషనరేట్:** ఉదయం 8 గంటలకు పని కొరకు వెళ్తూ ప్రమాదవశాత్తు మల్కాపూర్ శివారులోని మురుగునీటి కాలువ లో మానాల వెంకటేష్ మల్కాపూర్ గ్రామ నివాసి, తన మోటార్ సైకిల్ స్కూటీ తో సహా కాలవలో పడిపోయి చనిపోయినాడు అని తన భార్య అయిన మానాల స్వప్న ఫిర్యాదు మేరకు గోదావరిఖని వన్ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ కె.రమేష్‌కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వికలాంగుల సర్టిఫికెట్ కోసం ప్రత్యేక పోర్టల్

- **యుడిఐడి పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** కలెక్టరేట్ వి సి హాలు నందు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి అధ్యర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సదరం క్యాంపులు, ప్రత్యేక వైకల్య




గుర్తింపు కార్డులు, ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. సదరం ధ్రువీకరణ పత్రాల కోసం యుడిఐడి పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా దివ్యాంగులకు అవగాహన కల్పించాలన్నారు. గతంలో సదరం ధ్రువీకరణ పత్రం కోసం మీసేవ, విఎల్ఇ కేంద్రాలను ఆశ్రయించేవారని, ఇప్పుడు వీటితోపాటు యుడిఐడి పోర్టల్ , స్వంత మొబైల్ ద్వారా రిజిస్ట్రేషన్ మరియు స్లాట్లు చేసుకోవచ్చని తెలిపారు. క్యాంపుల వివరాలు కూడా సందేశం (మెసేజ్) ద్వారా తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. 21 రకాల వైకల్యం కలిగిన వారు యుడిఐడి ( యూనిక్ డిజాబ్లిటీ ఐడి ) కార్డును పొందవచ్చని తెలిపారు. సదరం కార్డును కూడా పోస్టల్ ద్వారా అభ్యర్థులకు చేరవేయడం జరుగుతుందని అన్నారు. గతంలో సదరం ధ్రువీకరణ పత్రం కలిగి ఉన్నవారు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం లేదని, దివ్యాంగులు ఎలాంటి అపోహలకు గురికాకుండా వారికి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. జిల్లాలో సదరం క్యాంప్ నిర్వహించే సందర్భాల్లో దివ్యాంగులకు అసౌకర్యం కలుగకుండా ర్యాంపు , త్రాగునీరు, టైలెట్స్ అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశం లో డి ఆర్ డి ఓ శ్రీనివాస్, జిల్లా వైద్య అధికారి వెంకట రావణ, డి సి ఎచ్ ఎస్ ప్రదీప్, జిల్లా పంచాయతి అధికారి జయసుధ, సుపరింతెన్డేంట్ వినోద్, డి పై ఎం నర్సిములు, ఎ పై ఎం కమలాకర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తక్షశిల డిగ్రీ కళాశాలలో చట్టాలపై అవగాహన




**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా తక్షశిల డిగ్రీ కళాశాలలో చట్టాలపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ డి.బి. శీతల్ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ నేటితరం యువత ఎలాంటి తప్పుడు దారులలో వెళ్తున్నారనే విషయాల గురించి మరియు మాదకద్రవ్యాల వినియోగానికి ఎలా దూరంగా ఉండాలి అనే విషయాల గురించి మాదకద్రవ్యాలు వినియోగించడం వలన కలిగే నష్టాలను గురించి వివరించారు. సమాజంలో యువత పాత్ర ప్రాముఖ్యత గురించి, వాహనాలు నడిపే యువకులు కచ్చితంగా చట్టంలోని నిబంధనలు పాటించాలని వివరించారు, కళాశాలలో ఎవరు కూడా ర్యాగింగ్ చేయకూడదని అందుకు సంబంధించిన చట్టాలు కఠిన శిక్షలు విధిస్తాయని వివరించారు, చట్టాలపై అవగాహన కలిగి ఉండడం వలన మన వలన జరిగే తప్పులను సరిదిద్దుకొని సమాజంలో బాధ్యతాయుతమైన వ్యక్తులుగా మెలుగవచ్చునని ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ టి. వెంకటేష్ గారు, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం. శ్రీనివాస్ గారు, కళాశాల ప్రిన్సిపల్ మరియు బోధన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్



**చట్టం రామగుండం :** మంచి నీటి పైప్ లైన్ ఏర్పాటుకు చేస్తున్న మట్టి తవ్వకం పనులను రామగుండం తాజా మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కన్నూరి సతీష్ కుమార్ మాట్లాడుతూ " 20 డివిజన్లో ముఖ్యంగా తబితా ఆశ్రమం పరిసరాలు, భరత్ నగర్, ఎస్టి కాలనీ కొన్ని ప్రాంతాలకు మంచినీటి సమస్య తీవ్రంగా ఉంటుంది. అందుకోసం సంపు నిర్మాణం జరిగినప్పటికి, పైపులైను ఏర్పాటు చేయడం కాస్త ఆలస్యం అయిందని, ఈ రోజు పైప్ లైన్ కోసం మట్టి తవ్వకం జరుతుందని, సకాలంలో పైప్ లైన్ పని పూర్తి చేయాలని గుత్తేదారుని కొరామని, ఈ ఎండాకాలంలోనే మంచినీటి ప్రజలకు అందించాలని మున్సిపల్ అధికారులని కొరామని, ఈ సమయంలో ఇట్టి నిర్మాణం కు సహకరిస్తున్న స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, కమీషనర్ అరుణశ్రీ, మున్సిపల్ ఇంజనీర్లకు ప్రత్యేక ధన్యవాదములు "అన్నారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక
CHATTAM NEWS
@ChattamTV
బుధవారం
12.03.2025


# జయహో డాక్టర్ బి.ఆర్ అంబేద్కరా.. !

- విశ్వానికే నాయకుడు బి.ఆర్ అంబేద్కర్
- బడుగు బలహీన వర్గాలతోనే రాజ్యాధికారం
- ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు విశారధన్ మహరాజ్



**చట్టం, వికారాబాద్ ప్రతినిధి :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొందరు వాడు కాదని, ఆయన అందరి వాడని ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు విశారదన్ మహరాజ్ అన్నారు. వికారాబాద్ మండల పరిధిలోని గొట్టిముక్ల గ్రామంలో అంబెద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఆర్. అనంతయ్య ఆధ్వర్యంలో అంబెడ్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ విగ్రహావిష్కరణకు ముఖ్య అతిథులుగా ధర్మసమాజ్ పార్టీ వ్యవస్థాపకులు విశారదన్ మహరాజ్, ప్రకృతికవి గాయకుడు జయరాజ్ విచ్చేశారు. ఈ సందర్భంగా విశారదన్ మహరాజ్ మాట్లాడుతూ.... యువత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుచుకోవాలని, బడుగు బలహీన వర్గాల ప్రజల పిల్లలను వారి తల్లిదండ్రులు ఉన్నతంగా చదివించాలని సూచించారు. విద్యతోనే ఏదైనా సాధ్యమని అంబేద్కర్ నిరూపించి, రాజ్యాంగాన్ని రచించారని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొంతమందికి పరిమితం కాకుండా అందరి గుండెల్లో గుడి కట్టే విధంగా ప్రయత్నించాలన్నారు. కుల వ్యవస్థను కూకటివేలతో పెకిలించేందుకు అంబేద్కర్ కంటే ముందే సంత్ కబీర్దాస్, శివాజీ మహారాజ్, జ్యోతిరావు పూలే, సాహు మహారాజ్ కృషి చేశారని తెలిపారు. సంత్ కబీర్దాస్, శివాజీ మహారాజ్, జ్యోతిరావు పూలే, సాహు మహారాజ్ ఆలోచన విధానాలను అర్థం చేసుకుని అంబెద్కర్ రాజ్యాంగ నిర్మాణం చేశారని అన్నారు. రాజ్యాంగం అమలులోకి రావడంతో నిమ్నజాతులకు ఎంతో మేలు జరిగిందన్నారు. బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం వచ్చినప్పుడే సమానత్వం సాధ్యమవుతుందని చెప్పారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో కుల గణన చేసిందని గుర్తు చేస్తూ రాష్ట్రంలో అత్యధికంగా బీసీ,ఎస్సీ, ఎస్టీ లు 85 శాతం ఉన్నపుడు ముఖ్యమంత్రి పదవి కూడా ఈ జాతుల వారికి ఇవ్వకుండా రెడ్లు(రేవంత్ రెడ్డి) ఎలా పరిపాలన చేస్తారని, ఒక వేళ ముఖ్యమంత్రి పదవి రెడ్లకు, వెలుమలకు కాకుండా బిసి, ఎస్టీ, ఎస్సి లకు అప్పచెప్పనప్పుడు కులగణన ఎందుకని ప్రశ్నించారు. ఇప్పుడిప్పుడే చైతన్యం అవుతున్న బిసి, ఎస్సి, ఎస్టీలకు కాంగ్రెస్ పార్టీ బుజ్జగించేందుకు ఎమ్మెల్సీ స్థానాలు కట్టబెట్టిందని, బీఆర్ఎస్ కుడా మరో బీసీ బిడ్డను ఎమ్మెల్సీగా చేస్తుందన్నారు. డాక్టర్ అంబెద్కర్ రాజ్యాంగం రూపకల్పన చేయకుంటే ప్రజలు ఇంకా అట్టడుగునా అణిచివేతకు గురి అయ్యేవారని, ఆయనను ఈ సమాజం ఎప్పటికీ మరిచిపోరాదని వివరించారు.ప్రకృతి కవి, కవి గాయకుడు జయరాజ్ మాట్లాడుతూ.... గ్రామాలలోని ప్రజలు అంబెద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని తెలిపారు. అంబేద్కర్ నిజమైన వారసులు మద్యానికి బానిస కారని,ప్రజలు మద్యానికి దూరంగా ఉండాలని అన్నారు. అంబేద్కర్ వల్లే బాగా చదువుకొని బలహీన వర్గాల ప్రజలు ఆయన లాగా సూటు బూటు వేసుకొని తిరగాలని చెప్పారు. ఏ వసతులు లేని దేశాలు అభివృద్ధి చెందాయని, కానీ మన దేశంలో సారవంతమైన నేలలు, భూమి, ఉక్కు కండరాలు కలిగిన యువత ఉన్న దేశం అభివృద్ధి చెడలేకపోతుంది. దానికి ముఖ్య కారణం కులమే అన్నారు. ప్రతి ఒక్కరు కులం వదిలేస్తే అభివృద్ధి సాధించవచ్చునన్నారు. దేశంలో కుల అహకారంతో హత్యలు నిత్యం జరుగుతున్నాయని, కులం లేకుండా అసలు హత్యలే ఉండవని తెలిపారు. తనకు ఇంటి పేరు ఉండదని, ఎందుకంటే కులం పేరు పెట్టుకుంటే మా కులం వ్యక్తి, మా ఆయన అంటూ వేరు చేస్తారన్నారు. కుల పిచ్చి ఉండొద్దని, ఎయిడ్స్ కంటే ప్రమాదకరం కులమన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ బ్రాహ్మణ అమ్మాయిని పెళ్లి చేసుకున్నారు. బ్రాహ్మణుల పిల్లలను జ్యోతిరావు పూలే సాదుకున్నారని అన్నారు. కులం పునాదుల పై జాతిని, నీతిని నిర్మించలేరని డాక్టర్ బి.ఆర్ అంబెద్కర్ చెప్పారన్నారు. మనుషులందరు సమానమే అంటూ జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు సదానంద రెడ్డి, ధర్మ సమాజ పార్టీ జిల్లా అధ్యక్షులు రవీందర్, బీజేపీ నియోజక వర్గ ఇంచార్జి నవీన్ కుమార్, దిశ కమిటీ మెంబర్ వడ్ల నందు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆనంద్ మాదిగ, కెవిపిఎస్ నాయకులు మహిపాల్, దళిత సంఘాల నాయకులు మల్లేశం, దానయ్య, విజయేందర్, బీఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు విజయేందర్ గౌడ్, మాజీ జడ్పీటిసి శ్రీనివాస్ ముదిరాజ్, గ్రామస్తులు ఆర్.వెంకటేష్, ఆర్ సురేష్, బి.కుమార్, సహదేవ్, జె నర్సింహులు, యాదగిరి, రాందాస్ తదితరులు ఉన్నారు.

## కామారెడ్డి జిల్లా పంచాయతీ అధికారిగా మురళీ ..



**చట్టం కామారెడ్డి ప్రతినిధి;** కామారెడ్డి జిల్లా పంచాయతీ అధికారిగా సోమవారం కే మురళి పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ జిల్లా పంచాయతీ అధికారిగా రెండు సంవత్సరాల పది నెలలకు పైగా పనిచేసిన దోమకొండ శ్రీనివాస్ నిజామాబాద్ జిల్లాకు బదిలీ కాగా ఆయన స్థానంలో నల్లగొండ నుండి మురళి సోమవారం శ్రీనివాస్ రెడ్డి పదవి బాధ్యతలను స్వీకరించారు.

## ఈనెల 17న వాహనాల వేలం పాట



**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** జిల్లా ఎక్సైజ్ పోలీస్టేషన్ పరిధిలో పట్టుబడిన 5 స్కూటర్లు, ఓ ఆటో, ఒక మారుతి కారును ఈనెల 17న వేలం పాట వేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ విజయ్ కుమార్ తెలిపారు. ఈ వాహనాలకు 18% జీఎస్టి కూడా ఉంటుందని, ఆసక్తిగలవారు ముందుగా రూ.5వేలు డిపాజిట్ చేసి తమ పేరు నమోదు చేసుకోవాలని సీఐ సూచించారు.

## మహిళ సాధికారత సాధించాలి



**చట్టం కామారెడ్డి ప్రతినిధి ;** మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ సాధికారత సాధించాలని మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్ అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా మేనేజర్ వాసంతి, మహిళా సిబ్బంది, మెప్మా మహిళా ఉద్యోగులు, పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వార్డు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు

## ఏసీబీకి చిక్కిన మున్సిపల్ ఆర్ఐ



**చట్టం కామారెడ్డి ప్రతినిధి ;** మ్యుటేషన్ కోసం లంచం తీసుకుంటూ మున్సిపల్ ఆఐ ఏసీబీకి చిక్కాడు. ఈ ఘటన మెదక్ జిల్లాలో చోటు చేసుకుంది. మెదక్ మున్సిపాలిటీలో ఆర్ఐగా పనిచేస్తున్న జానయ్య ఓ ఇంటి మ్యుటేషన్ కోసం బాధితుడి నుంచి రూ.12వేలు డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించగా.. అధికారులు జానయ్యను మున్సిపల్ ఆఫీస్లోనే రెడ్యండెడ్గా పట్టుకున్నారు. ఆర్ జానయ్య గతంలో కామారెడ్డి మున్సిపాలిటీలో ఆర్ఐగా పనిచేసి మెదక్కు బదిలీపై వెళ్లారు

## విద్యుత్ షాక్ తో రైతు మృతి




**చట్టం కామారెడ్డి ప్రతినిధి;** షాక్ తో రైతు మృతి చెందిన సంఘటన రాజంపేట మండలం తలమడ్ల గ్రామంలో చోటు చేసుకుంది. రాజంపేట ఎస్సై పుష్ప రాజ్ తెలిపిన వివరాల ప్రకారం.. తలమడ్ల గ్రామానికి చెందిన పెట్టిగాడి రామచంద్రం (61) మంగళవారం ఉదయం గ్రామ శివారులోని తమ వ్యవసాయ పొలంలో నీరు పారించడానికి బోర్ స్టాటర్ స్టార్ట్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మరణించాడు. ఎంతసేపైనా ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెళ్లి చూడగా ప్రమాదవశాత్తు బోరుమోటారు వద్ద విద్యుత్ షాక్తో అక్కడికక్కడే మృతి చెంది ఉన్నట్లు గుర్తించారు. మృతునికి కూతురికి పెళ్లి కాగ, కుమారుడు ఉన్నారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు ఎస్సై పుష్పరాజ్ తెలిపారు.

## ఎల్ఆర్ఎస్ క్రమబద్దీకరణకు హెల్ప్ లైన్ డెస్క్ ఏర్పాటు : కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**చట్టం కామారెడ్డి ప్రతినిధి** అనధికార లేఅవుట్లు, వ్యక్తిగత ప్లాట్లక్రమబద్దీకరణకు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని దరఖాస్తు దారులు సద్వినియోగ పరుచుకునే విధంగా సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. మంగళవారం కామారెడ్డి మున్సిపాలిటీ లో ఎల్ఆర్ఎస్ హెల్ప్ లైన్ డెస్క్ లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... లేఅవుట్లు, ప్లాట్ల రెగ్యులరైజ్ చేసుకునేందుకు దరఖాస్తు చేసుకున్న వారికి ఫోన్ల ద్వారా సమాచారం అందించాలని తెలిపారు. మార్చి 31 వరకు ప్రభుత్వం కల్పిస్తున్న రిబేట్ గురించి విస్తృతంగా దరఖాస్తుదారులకు తెలిసే విధంగా ప్రచారం చేయాలని తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో ఎల్.ఆర్.ఎస్. పై ఏర్పాటుచేసిన కౌంటర్లను కలెక్టర్ పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతి దరఖాస్తు దారునికి సమాచారం అందించి, రిబేట్ గురించి తెలియజేయాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. ప్రతి రోజూ ఎల్.ఆర్.ఎస్.పై సమీక్షించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ను ఆదేశించారు. పట్టణంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని తెలిపారు. వేసవి కాలం దృష్ట్యా మొక్కలకు వాటరింగ్ నిర్వహించాలని అన్నారు. అవసరమైన ట్యాంకర్ లను కొనుగోలు చేయాలని ఇప్పటికే చెప్పడం జరిగిందని, పార్క్ ల్లో చిన్న పిల్లలు ఆడుకునేందుకు, జిమ్ వంటివి తొందరగా ఏర్పాటు చేయాలని తెలిపారు. వేసవి కాలం నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అద్దె పై బోరుబావులు గుర్తించాలని సూచించారు. అవసరమైన చోట్ల ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని అన్నారు. హరిత హారం. క్రింద నాటిన మొక్కలను సంరక్షించాలనీ తెలిపారు.పట్టణంలో అనధికారికంగా ఏర్పాటు చేసిన హోర్డింగ్స్ లను తొలగించాలని, పర్మిషన్ ఉన్న హోర్డింగ్స్ లపై ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకొనుటకు అనుమతించాలని తెలిపారు. డిమాండ్ మేరకు ప్రాపర్టీ టాక్స్ వసూలు చేయాలనీ తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, మున్సిపల్ ఇంజనీర్ వేణు గోపాల్, సహాయ ఇంజనీర్ శంకర్, టీ.పి.ఓ గిరిధర్, ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్షేమ వసతి గృహాల్లో మెను పాటించకపోవడం చాలా బాధాకరం

- సమస్యలతో సతమతమవుతున్న హాస్టల్ విద్యార్థులు
- (సి వై ఎస్ ఎస్) నిర్మల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శీతాల్కర్ అరవింద్



**చట్టం, నిర్మల ప్రతినిధి :** నిర్మల్ జిల్లాలో ఉన్న ఎస్సీ ఎస్టీప్రభుత్వ గురుకుల పాఠశాలల సైతం విద్యార్థిని విద్యార్థులకు మెను ప్రకారం భోజనం అందించడం లేదని శీతల్కర్ అరవింద్ సి వై ఎస్ ఏస్ మాట్లాడుతూ:..కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత కాస్మోటిక్ చార్జీలు పెంచుతూ కొత్త మెనూ పెట్టడం సంతోషకరమైన విషయం అని అన్నారు కానీ అది ఎక్కడ కూడా పూర్తిస్థాయిలో అమలు కాలేదు బడుగు బలహీన పేద విద్యార్థులకు ఆశ పెట్టి నిరాశ చేసింది ఈ ప్రభుత్వం అని అనవచ్చు ప్రతి హాస్టల్లో వంట సామాగ్రి లేక మెనూ అమలు అవుతుందా సరిపడా హాస్టల్లో వర్కర్స్ ఉన్నారా అని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి హాస్టల్ వార్డెన్ జిల్లాస్థాయిలో మీటింగ్ పెట్టి వాళ్ళ యొక్క అభిప్రాయాలు సేకరించి ముందుకు సాగాలని కలెక్టర్ కి ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాం మెనూలో ఇంకా మార్పులు చేర్పులు చెయ్యాలి విద్యార్థులకు సీజనల్ ఫుడ్స్ అందించాలి అలాగే ప్రతి సంక్షేమ వసతి గృహంలో చదువుతున్న విద్యార్థులకు ప్రతినెల ప్యాకెట్ మనీ కోసం 1200 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని, అలాగే అద్దె భవనాల్లో నడుస్తున్న హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలి జిల్లా వ్యాప్తంగా అనేక హాస్టల్లో వార్డెన్లా నిర్లక్ష్యం విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి పరిస్థితి వస్తుందని అన్నారు. విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు హాస్టళ్లకు సమయానికి వస్తలేరు విద్యార్థులు పాఠశాలకు వెళ్లినప్పుడు వస్తున్నారు. వెంటనే జిల్లా ఎస్సీ ఎస్టీ మరియు బిసి జిల్లా అధికారులు ఆఫీసులకే పరిమితం అవ్వడం వల్ల విద్యార్థులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి విధులను నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో భారీ సంఖ్యలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు.

## బాసరలో ఘనంగా చత్రపతి శివాజీ వర్ధంతి



**చట్టం బాసర :** హిందూ సామ్రాట్ చత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి బాసర మండల కేంద్రంలో శివాజీ చౌక్లు గల విగ్రహానికి ముందుగా పూలమాలలు వేసి నివాళులు అర్పించి కొవ్వొత్తులతో శాంతియుతంగా వర్తాంతిని బాసర మరాఠా సంఘం సభ్యులు జరుపుకున్నారు. అనంతరం కొందరు వ్యక్తులు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. శివాజీ మహారాజ్ కొడుకు శంబాజీ మహారాజ్ను హత్య చేయాలనే పంతంతో ఉన్న ఔరంగజేబు సైన్యాదికారి ముఖరబ్ ఖాన్కు శంభాజీ ఉన్న సమాచారం అందించి గుడిపడ్వ (ఉగాది) రోజున కొంకణ్ ప్రాంతంలో సంగమేశ్వర్ దగ్గర 1689 మార్చ్11న మాటువేసి శంభాజీపై మూకుమ్మడిగా దాడి చేసింది ఎవరు..? ఆయనను గుర్రాలతో ఈడ్చుకెళ్ళి మనుస్మృతిలో పేర్కొన్నవిధంగా క్రూరంగా గోర్లు పీకి, చర్మాన్ని ఒలిసి తల నరికి.. తల మొండెమును భీమానదిలో విసిరి దానిని ఎవ్వరూ తాకకూడదని హెచ్చరిక చేసింది ఎవరు.? శంభాజీనీ మొగలులు చంపితే.. మరాఠా రాజ్యం ఎవరికి చెందుతుంది.? మొగులులకే చెందుతుంది.! కానీ ఆయన అనంతరం మరాఠా రాజ్యం ఎవరి ఆధీనంలోకొచ్చింది.. పీశ్వా బ్రాహ్మణుల ఆధీనంలోకొచ్చింది..! ఇక్కడే మెదడుకు కొంచెం పని కల్పించాలి ! కుట్రలు కుటిలత్వం పసిగట్టాలి.. చరిత్రపై కొంచెమైనా ఆలోచన అవగాహన అనేది ఉంటే బూటకపు కల్పిత కట్టు కథల వక్రీకరణల చిత్రీకరణ మొగాల్ చక్రవర్తులు చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మరాఠా సంఘం అధ్యక్షులు మారుతి పటేల్, గణేష్ పటేల్, భోజనం కౌటా బల్కం పవన్, సంజీవ్ కుమార్, నవీన్ కుమార్, యోగేష్ సంఘ సభ్యులు తదితరులు ఉన్నారు.

## శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి ఆశీస్సులు పొందిన అశోక్ సాదుల

- వైభవంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్న



**చట్టం న్యూస్ శివ్వంపేట :** మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని ఉసిరిక పల్లి గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు అశోక్ సాదుల మంగళవారం నాడు హైదరాబాద్ నగరంలో శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి, ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. హైదరాబాద్ నగరంలోని హైటెక్ సిటీ లోని మై హోమ్స్ గ్రూప్స్ ఆధ్వర్యంలో నిర్మించిన హనుమాన్ దేవస్థానం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా చిన్న జీయర్ స్వామి తోపాటు మై హోమ్స్ గ్రూప్స్ చైర్మన్, డాక్టర్ జూపల్లి రామేశ్వరరావు పాల్గొన్నారు., దాంట్లో భాగంగా బిజెపి యువ నాయకులు అశోక్ సాదుల కూడా కార్యక్రమంలో పాల్గొని వారిని మరియదపూర్వకంగా కలవడం జరిగింది,ఈ సందర్భంగా అశోక సాధుల మాట్లాడుతూ శ్రీ శ్రీ శ్రీ చిన్న జీయర్ స్వామి ఆశీస్సులు తీసుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని,అదేవిధంగా మై హోమ్స్ గ్రూప్స్ అధినేత జూపల్లి రామేశ్వరరావును, మర్యాదపూర్వకంగా కలవడం సంతోషకరంగా ఉందని అశోక్ సాధుల మీడియాతో మాట్లాడుతూ అన్నారు.

## క్రీడలు శారీరక ధృఢత్వానికి దోహదపడతాయి

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వెల్లడి



**చట్టం, నిర్మల్ ప్రతినిధి** క్రీడలు మహిళల ఆరోగ్యానికి ఎంతో దోహదం చేస్తాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మంగళవారం కొండాపూర్ సమీపంలోని నిర్మల్ స్పోర్ట్స్ అకాడమీలో జిల్లా యువజన సర్వీసులు, క్రిడల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన మహిళల ప్రత్యేక క్రీడా పోటీల ముగింపు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని పెంచే గొప్ప సాధనంగా నిలుస్తాయని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. విజయం సాధించినవారు విజయాన్ని మరింత ప్రేరణగా తీసుకుని ముందుకు సాగాలని, అలాగే ఇతర క్రీడాకారులు తమ నైపుణ్యాలను మెరుగుపరచుకునేందుకు ఈ అనుభవాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో మహిళలు అన్ని రంగాలలో ప్రగతి సాధిస్తున్నారన్నారు. మహిళల క్రీడా ప్రోత్సాహానికి జిల్లాలో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం వివిధ క్రీడా పోటీలలో గెలుపొందిన మహిళలకు కలెక్టర్ బహుమతులను ప్రధానం చేశారు .ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్న కళ్యాణి, జిల్లా యువజన సర్వీసుల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, మహిళ ఉద్యోగులు, నిర్మల్ స్పోర్ట్స్ అకాడమీ ఫౌండర్స్ నందకుమార్, పోతన్న, కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న పోచారం



**చట్టం న్యూస్ మోస్రా /వర్ని:** నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గ పరిధి లోని కోటగిరి మండల కేంద్రంలోని మజీద్ ఆవరణలో ముస్లిం సోదారుల కోసం కోటగిరి మండల నాయకులు జుబేర్ ఏర్పాటు చేసినటువంటి ఇఫ్తార్ విందులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదర, సోదరమణిలకు శుభాకాంక్షలు తెలియజేసిన పోచారం స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఈతదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్లో సివిల్ పంచాయతీలు పెట్టకండి..

- ఫిర్యాదుల పట్ల తక్షణమే స్పందించాలి..
- రెండో రోజు జిల్లా ఎస్పీ పర్యటన..




**చట్టం కామారెడ్డి ప్రతినిధి ;** పోలీస్ స్టేషన్లో సివిల్ పంచాయతీలు పెట్టకండి అని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు పోలిస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుల పట్ల తక్షణమే స్పందించి వారికి న్యాయం చేయాలని ఎస్పీ ఆదేశించారు. జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఆయన మంగళవారం భిక్కనూరు పోలీస్ స్టేషన్ ను విజిట్ చేశారు. ఈ సందర్భంగా ఆయనకు పోలీస్ ఆఫీసర్లు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతించారు. అనంతరం ఆయన ఎస్ఐ కార్యాలయంలోని రిసెప్షన్ తోపాటు, కార్యాలయంలోని ఛాంబర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లాఅండ్ ఆర్డర్ మెయింటెన్ చేయాలని సూచించారు. కార్యాలయంలో పనిచేసే ప్రతి ఒక్కరూ సమయానికి అనుగుణంగా డ్యూటీ లు చేయాలని, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించే విధంగా చూడాలని సూచించారు. స్టేషన్ సిబ్బందిని కొత్త ఎస్పీకి పరిచయం చేశారు. ఆయన వెంట భిక్కనూరు సీఐ సంపత్ కుమార్, ఎస్ ఐ డి ఆంజనేయులు ఉన్నారు

# పట్టణంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి విజయోత్సవ ర్యాలీ



**చట్టం న్యూస్ జహీరాబాద్:** జహీరాబాద్ పట్టణంలో మంగళవారం నాడు భారతీయ జనతా పార్టీ జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు పూల సంతోష్ ఆధ్వర్యంలో పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించిన బిజెపి ఎమ్మెల్సీ అంజి రెడ్డి, మరియు బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీమతి గోదావరి జహీరాబాద్ పట్టణంలోని మానస నాగదేవత మందిరానికి దర్శన నిమిత్తం రావడం జరిగింది. అదేవిధంగా జహీరాబాద్ పట్టణంలోని నాయకులు పెద్ద ఎత్తున వారికి స్వాగతం పలికి లైఫ్ స్టైల్ షాపింగ్ మాల్ వద్ద గజమాలతో సత్కరించి, అనంతరం భవాని మందిర్ చౌరస్తా వద్ద మహిళ మూర్తులతో హారతి తో ఘన స్వాగతం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు శ్రీనివాస్ గౌడ్, గొల్ల భాస్కర్, సుభాష్ రెడ్డి, జనార్ధనరెడ్డి, మల్లికార్జున్ పాటిల్, అరుణ కౌలాస్, మఠం విశ్వనాథ్, అప్పం శ్రావణ్, బొగ్గుల సంతోష్, జీవన్, నరేష్ పాటిల్, సురేష్ పూరి, పాలింకర్ సంతోష్, హరీష్, అప్పం రమేష్ అర్చన శారద, సుచిత్ర , మంజులత, అనిత, శోభరాణి ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

# బీటీ రోడ్డు పనులు పూర్తి చేయించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

- **కృతజ్ఞతలు తెలిపిన టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా**



**చట్టం న్యూస్ శివ్వంపేట :** గత సంవత్సరం నుండి నర్సాపూర్, తూప్రాన్ ప్రధాన రహదారి నుండి శివ్వంపేట మండలం దొంతి గ్రామం మధ్య వరకు అసంపూర్తిగా ఉన్న రోడ్డును బీజీ రోడ్డుగా మార్చడం పట్ల దొంతి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు, నర్సాపూర్ శాసనసభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డికి తాజా మాజీ ప్రజా ప్రతినిధులు దొంతి టిఆర్ఎస్ పార్టీ తరపున ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అసంపూర్తిగా పెండింగ్ లో ఉన్న ఈ రోడ్డు వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నామని ఈ విషయాన్ని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే తమ రోడ్డు సమస్య కోసం ఆమె సహకరించి బిటి రోడ్డు కోసం కోసం కృషి చేశారని గ్రామస్తులు అంటున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా, ఉపాధ్యక్షులు లాయక్, మండల పార్టీ ప్రచార కార్యదర్శి బుద్ధుల బిక్షపతి, నాయకులు గంగం నరేంద్ర గుప్తా, వంజరి రాహుల్, కొత్త శ్రీనివాస్, బొడ్డు సుధాకర్, గుర్రం శ్రీకాంత్ రెడ్డి, గోత్రాల లక్ష్మీనరసయ్య, వరిగే కాంతం, పోతుగాని నరేష్, చాకలి దశరథ, జగిని చంద్రం, మంగలి బాలు, బుడిగే ఆంజనేయులు గౌడ్, కటికే శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

# బోరేగంలో ప్రజలకు మంచినీటి కష్టాలు



**చట్టం, తానూర్ :** నిర్మల్ జిల్లా తానురు మండలం బోరిగంలో ప్రజలకు మంచినీటి కష్టాలు ఎదుర్కొంటున్నారు. గత కొన్ని నెలల నుండి గ్రామంలో గత కొన్ని నెలల నుండి మంచినీరు లేకపోవడంతో నేరుగా గ్రామస్తులు గ్రామ చివరన గల బోరుబావి నుండి మంచినీరు తీసుకువచ్చి త్రాగుతున్నారు. ఇట్టి విషయమై మండల డివిజన్ స్థాయి అధికారులకు మిషన్ భగీరథ అధికారులకు విన్నవించగా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆగ్రహిస్తున్నారు. మంచినీరు త్రాగాలంటే నేరుగా గ్రామ ప్రక్కన గల పొలంలో ఉన్న బోరుబావి నుండి నీరు తీసుకురావడం జరుగుతుందని ముందే వేసవికాలం మండుటెండల్లో చిన్నారులతో ప్రజలు అష్ట కష్టాలు పడుతూ మంచినీటిని తీసుకురావడం ఎంతో కష్టంగా మారిందని తెలుపుతున్నారు. అంతకుముందే జిల్లా కలెక్టర్ మండలంలోని ఈ గ్రామంలోనైనా మంచినీటి ఎద్దడి నెలకొండ చూడాలని అధికారులకు ఆదేశించగా జిల్లా కలెక్టర్ ఆదేశాలను బేకదారు చేస్తూ జిల్లా యంత్రాంగం పట్టించుకోకుండా ముందే మండుటల్లో వేసవికాలం ఉండడంతో చిన్న పిల్లలతో పాటు మహిళలు ఎండలు గ్రామం నుండి పక్కనున్న బోరుబావి నుండి మంచినీరు తీసుకురావడంతో అనేక తిప్పలు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు మండల స్థాయి అధికారులు జిల్లా స్థాయి అధికారులు మిషన్ భగీరథ అధికారులు స్పందించి తమ సమస్యలను తీర్చాలని గ్రామస్తులు తమ తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


# ఘనంగా కాంగ్రెస్ నాయకులు వారాల గణేష్ పెళ్లిరోజు వేడుకలు

- **శివ్వంపేట మాజీ సర్పంచ్ స్రవంతి నవీన్ గుప్తా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం**



**చట్టం న్యూస్ శివ్వం పేట :** మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వారాల గణేష్ పెళ్లిరోజు వేడుకలు మంగళవారం నాడు ఘనంగా జరిగాయి. శివ్వంపేట మాజీ సర్పంచ్ పులిమామిడి స్రవంతి నవీన్ గుప్తా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు కార్యకర్తల మధ్య వారాల గణేష్ ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. వారాల గణేష్ ప్రతి ఒక్కరికి సుపరిచితుడు కావడంతో ఆయన పెళ్లిరోజు సందర్భంగా పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు అభిమానులు హాజరై శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పులిమామిడి నవీన్ గుప్తా, నాయకులు వంజరి గౌరీ శంకర్, బిస్కుంది అంజయ్య, కమలయ్య గారి వెంకటేష్, బిజిలిపురం సత్తయ్య, షేక్ అలీ, ఈసారపు రాజు గౌడ్, బిస్కుందు నాగేష్, కమ్మరి ఆచారి, బాసంపల్లి ప్రభులింగం గౌడ్, ఈసారపు శ్రీనివాస్ గౌడ్, దావూద్, కములయ్య గారి రాములు, వంజరి నాగభూషణం, వజ్జా శ్రీనివాస్, ఇసుగారి శ్రీనివాస్, దానబోయిన కృష్ణ, మెతుకు మల్లేష్,సరిగారి హరికృష్ణ, మహేష్ యాదవ్, ముదగళ్ల ముత్యాలు, సద్దాం, నిఖిల్, సల్మాన్, మణికర గౌడ్, ఇసు గారి మధు, కార్తీక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు,

# ఏసీబీకి చిక్కిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్



**చట్టం, బోథ్ :** ఆదిలాబాద్ జిల్లాలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఎడ్యుకేషనల్ & వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జిన్నంవార్ శంకర్ రూ.50 వేల లంచం తీసుకుంటూ మంగళవారం ఏసీబీకి పట్టుబడ్డాడు. ఆదిలాబాద్ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ (బాలికలు) నిర్మాణ స్థలంలో లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్గా ఆయనను పట్టుకున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కోరిన కోరికలు తీర్చే మినీ తిరుపతి ఇంద్ర కీలాద్రి



కోరిన కోరికలు తీర్చే దైవంగా బాసిల్లుతున్నమినీ తిరుపతిగా ప్రఖ్యాతి పొందిన మహబూబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలోని ఇందకీలాద్రి పర్వతంపై కొలువున్న పద్మావతి అలివేలు మంగమ్మ సహిత వెంకన్న బ్రహ్మోత్సవాలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు బ్రహ్మోత్సవ శోభతో నిండాయి ఈ ప్రాంత భక్తుల కొంగుబంగారంగా వేంచేసిన శ్రీనివాసుడు సన్నిధికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ సిబ్బంది అన్ని ఏర్పాటు చేశారు మార్చి 14 నిండు పౌర్ణమి హోలీ రోజున జరిగే స్వామివారి కల్యాణోత్సవానికి జిల్లా నుంచి కాకుండా ఉమ్మడి ఖమ్మం నల్గొండ ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి భక్తులు అధిక సంఖ్యలు తరలి వస్తారు ఆలయానికి ఒక పురాణ కథ వుంది ఒకరోజు సంధ్య సమయంలో కొందరు పశువులు కాపారులు చూస్తుండగా సుమారు ఎనిమిదేళ్ల వయసుగల బాలుడు దిగంబరంగా ఇంద్రకీలాద్రి పర్వతం పైకి పరిగెత్తినట్లుగా అక్కడ అదృశ్యం అయ్యాడని అంతలోనే కారు చీకట్లో అమ్ముకున్నాయని పశువుల కాపరు లు గ్రామానికి గ్రామస్తులకు జరిగిన విషయాన్ని చెప్పారట అదే రోజు రాత్రి గ్రామంలో చిన్న పిల్లలు పాల కోసం తపించి ఎవరు పాలు తాగాకపోవడం చెట్లు ఊగకుండా వుండడము నిద్రలో ఉన్నవారు కలవరానికి గురి కావడము అలవాటు ప్రజ్సలు తావు లేక భూమిని పట్టుకున్నట్లు వుండడము వెయ్యి ఏనుగులు గ్రామము మీద ఉన్నట్లు దిగంబర బాలుడు పరుగెత్తిన మార్గం గుండా రబ్బరు బంతులు మాదిరిగా సుమారు మూడు కిలోమీటర్ల వరకు విస్తరించినట్టుగా కథ ప్రచారంలో ఉంది ఆనాడు వెలువడిన శబ్దాలకు చుట్టుపక్కల ప్రజలు ఉలిక్కి పడి అక్కడికి తరలివచ్చి బాలి కకు పూనకం రూపములో వచ్చి సర్ప ఆకారం లో స్వయం శక్తులు గల దేవుడు గా పడుతున్న సమయంలో శ్రీ వేంకటేశ్వర స్వామి తన మహిమతో అక్కడ ఉన్న ఒక బాలికగా పూనకా రూపంలో వచ్చి తన సర్పవరంలో స్వయం శక్తి స్వరూపడగా భక్తులను తరింప చేయ డానికి అవతరించారని ఆంతర్యాన్ని తెలియజేసినట్లు చెబుతారు బ్రహ్మోత్సవాల మార్చి 12 న ఫాల్గుణ త్రయోదశి రాత్రి 8 గంటలకు తలక్కంతో బ్రహ్మోత్సవాల ప్రారంభం కానుండగా 13న బింద తీర్థం ప్రాబోధిత ప్రబంధ సేవ కాలం పరమపదోత్సవం తీర్థ ప్రసాదం గోష్టి 14న విశ్వక్సేన ఆరాధన పుణ్యాహావాచనం అంకురార్పణం బీరీ పూజ దేవతరోహణం హోమం బలి పురాణం తర్వాత రాత్రి 8 గంటలకు స్వామీ కళ్యాణం 15 న బలి పురాణం పురవీధి సేవ సదసస్యాము తీర్థ ప్రసాద గోష్టి 16 న పూర్ణాహుతి ధ్వజపట ఉద్వాసన పుష్పయాగం ఏకాంత సేవ మహా దాశ్రీర్వముతో ఉత్సవాలు ముగింపు జరుగుతాయి అలాగే భూపాల్ పల్లి జిల్లా రేగొండ మండలము కోటంచ లో నరసింహా స్వామి జాతర హనుమకొండ లోని ఎర్ర గట్టు వెంకన్న జాతర వరంగల్ గీసు గొండ మండలము లోని కొమ్మాల జాతరలు కూడా వైభవముగ జరుగుతాయి హోలి పర్వదినము న పెద్ద యెత్తున భక్తులు ఆయా జాతరలకు తరలి వస్తారు భక్తులకు ఇబ్బంది కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలి జాతరకు పోదాం ఆ స్వాముల కరుణ కటాక్షాలు పొందుదాం కామిడి సతీష్ రెడ్డి జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా మార్చి 12 న ఇంద్ర కీలాద్రి పర్వతము మీద జాతర ప్రారంభ సందర్భంగా 9848445134

# ప్రాజెక్టుల తయారీ పరిశోధన మెలకువల పై కార్యశాల




**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** ప్రభుత్వ డిగ్రీ మరియు పి.జి కళాశాల అటానమస్ లో కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్ మెంట్ విభాగం ఆధ్వర్యంలో ' ప్రాజెక్టుల తయారీ పరిశోధన మెలకువలు' అనే' అంశంపై డిగ్రీ, పీజీ చివరి సెమిస్టర్ విద్యార్థులకు ఒక రోజు కార్యశాలను నిర్వహించడం జరిగింది 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం కామర్స్ విభాగం డీన్ ప్రొఫెసర్ కే కృష్ణ చైతన్య ముఖ్య వక్తగా మాట్లాడుతూ ప్రాజెక్టు రూపకల్పనలో పాటించవలసిన మెలకువలను, నివేదికలు తయారుచేసి సమర్పించవలసిన విధానాన్ని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులలో సామాజిక సమస్యల పట్ల, అవగాహన, సూక్ష్మ పరిశీలన పరిశోధన తృష్ణ పెంచుటకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగా న్ని అభినందించారు. నిపుణులైన అధ్యాపకుల పర్యవేక్షణలో నాణ్యమైన ప్రాజెక్టులు రావడం వల్ల తర్వాత కాలంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాల విషయంలో ఇవి ఉపయోగపడతాయని గణాంక మరియు సాంకేతిక సాధనాల విషయంలో మంచి నైపుణ్యం పొందవచ్చు అని వివరించారు . కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి సునీత ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడే కార్యక్రమాలను నిర్వహిస్తున్నందుకు కామర్స్ విభాగానికి అభినందనలు తెలియజేశారు విద్యార్థులు సానుకూల దృక్పధాన్ని అలవర్చుకోవాలని పరిశోధన మెలకువలతో మంచి ప్రాజెక్టులను రూపొందించాలని కోరారు. అనంతరం కార్యశాల కన్వీనర్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం అధిపతి .డా గోపాల సుదర్శనం కార్యశాల లక్ష్యాలను, ఉద్దేశాలను వివరించారు. పరిశోధనా సమస్యల గుర్తింపు, పరిష్కార మార్గాలు, ఫలితాల విశ్లేషణ సాధనాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి అయోధ్య రెడ్డి, సులేమాన్ అహ్మద్, డాక్టర్ ఉమామహేశ్వరి, గురుచరణ్ దాసు, డాక్టర్ టి శ్రీనివాస్ తో పాటు వాణిజ్య వ్యాపార శాస్త్ర విభాగాల అధ్యాపకులు, కళాశాల ఆచార్యులు పాల్గొన్నారు.

# గిరిజనుల హక్కుల సాధనకై మార్చి 29న చలో మానుకోటను విజయవంతం చేయండి



**చట్టం గంగారాం:,** అధ్యక్షుడు బోడ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో ఈనెల 29 న మానుకోటలో గిరిజనుల హక్కుల సాధనకై జరిగే సభను విజయవంతం చేయాలని కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రమేష్ నాయక్ , తేజావత్ వాసు నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 12 శాతం గల జనాభా కలిగి ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రావడానికి గిరిజనులు అందరూ గంపగుత్తగా ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను ఎంపీలను గెలిపించుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం కావస్తున్నా కూడా గిరిజనులకు సంబంధించిన ఎస్టీ కార్పొరేషన్ నిధులు గాని, ట్రైకార్ లోన్లు గాని, గిరిజనుల అభివృద్ధి కోసం ఎటువంటి ఒక్క రూపాయి కూడా బడ్జెట్ విడుదల చేయలేదని అన్నారు. అదేవిధంగా లంబాడి సామాజిక వర్గానికి చెందిన ఏ ఒక్క ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. గెలిచిన లంబాడి సామాజిక వర్గం ఎమ్మెల్యేలలో ఒకరికి మంత్రి పదవి ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా లంబాడీల మాతృభాషా ఆయన గోర్ బోలి ను గుర్తించి రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్ లో చేర్చాలన్నారు. కేంద్ర ప్రభుత్వం సమగ్రమైన కుల గణన చేపట్టి రాష్ట్రంలో 12 శాతం, కేంద్రంలో 14 శాతం వరకు రిజర్వేషన్ కల్పించి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చాలని అన్నారు. కుల వర్గీకరణ లో క్రీమీలేయర్ ను పాటించి రిజర్వేషన్లను జీరో చేసే కుట్రను విరమించుకోవాలన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి తండాల, గుడాల గ్రామపంచాయతీలను రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా గుర్తించి వాటి అభివృద్ధి కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఏజెన్సీ చట్టాలను 100% అమలు చేయాలని అన్నారు. మైదాన ప్రాంతాలలో ఉండే ప్రతి జిల్లాలలో మైదాన ప్రాంత ఐటిడిఏ లను ఏర్పాటు చేసి గిరిజనులు అభివృద్ధి చెందే విధంగా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవుట్సోర్సింగ్ ఉద్యోగాల భర్తీ విధానంలో ఏజెన్సీ వ్యవస్థను రద్దుచేసి రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా అవుట్సోర్సింగ్ ఉద్యోగాలు ఇవ్వాలని అన్నారు. అతి పెద్ద గిరిజన జిల్లా అయిన మహబూబాబాద్ లో గిరిజన మ్యూజియం ను ఏర్పాటు చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో లంబాడీల కోసం కమ్యూనిటీ హాల్ లను నిర్మించాలని కోరారు. గురుకులాలు, ఆశ్రమ హాస్టల్ లలో చదివే విద్యార్థినీ, విద్యార్థులకు పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త రెవిన్యూ చట్టాన్ని వెంటనే అమలు చేసి గిరిజనులకు సంబంధించిన భూములకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇప్పించి గిరిజనుల భూములు కబ్జాకు గురికాకుండా చూడాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ధరావత్ హాతిరం నాయక్, బానోత్ రవి నాయక్ చైర్మన్ శివరాం నాయక్ బాలు నాయక్ దేవేందర్ నాయక్, రాందాస్ నాయక్ బిక్షపతి, అనిత, భద్రమ్మ,లక్ష్మి, బానోత్ సాయి నాయక్, బోడ సాయి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వరి సాగుకు నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలి



**చట్టం న్యూస్ మెదక్ ప్రతినిధి :** జిల్లాలో ఇరిగేషన్ ఆయకట్టు ద్వారా నీటి వనరులను సమర్థవంతంగా వరి పంటకు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మెదక్ జిల్లాఈరోజు పాపన్నపేట మండలం ఎల్లాపూర్ శానాయపల్లి పొడిచినపల్లి గ్రామాలలోని FN కెనాల్ ఆయకట్టు చివరి నీటిపారుదల వ్యవస్థను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా వరి పంటకు నీటి వనరులు , కెనాల్ కాలువలు,ఆయా ప్రాంతాలలో ప్రస్తుత యాసంగిలో రైతులు సాగు చేస్తున్న వరి క్షేత్రాలను పరిశీలించారు. బోరుబావుల కింద సాగవుతున్న వరి పైరు ఏ స్థితిలో ఉంది, సాగునీటి లభ్యత ఏ మేరకు అందుబాటులో ఉంది అన్న అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. వ్యవసాయ అధికారులను, సంబంధిత రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్ని ఎకరాల విస్తీర్ణంలో వరి పంట సాగు చేశారు,, మిగితా విస్తీర్ణంలో వరి పంట దిగుబడులు చేతికి వచ్చేందుకు ఇంకా ఎంత సమయం పడుతుంది, ఎన్ని తడులు నీరు అవసరం అవుతుంది, గతేడాది యాసంగిలో పంటల పరిస్థితి ఎలా ఉండింది, ఏ రకం ధాన్యం సాగు చేస్తున్నారు తదితర వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. కలెక్టర్ వెంట ఇరిగేషన్ ఏ.ఈ విజయ్ కుమార్, సంబంధిత అధికారులు రైతులు తదితరులు ఉన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఆడపడుచులకు వరం

- **లబ్దిదారులకు 43 చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్..**



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి ::** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భూపాలపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 43 మంది కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ లబ్దిదారులకు రూ.43,04,988/ విలువైన చెక్కులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లలకు కళ్యాణ లక్ష్మి పథకం గొప్ప వరం అని ఎమ్మెల్యే అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడపిల్లలకు ఆర్థికంగా ఆదుకుంటున్నదని అన్నారు.

**ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్..**

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో భూపాలపల్లి పురపాలక సంఘం, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) జిల్లా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్యాంటీన్ ను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ. ఆసుపత్రికి వచ్చే రోగులు వారి సహాయకుల సౌకర్యార్థం నాణ్యమైన భోజనం అందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఈ తరహా క్యాంటీన్ లను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వం మహిళల సంక్షేమానికి కట్టుబడి ఉందని, అందులో భాగంగా మహిళలకు ఎన్నో వినూత్న కార్యక్రమాలను చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# డిగ్రీ కళాశాలలో జిల్లాస్థాయి యువజన ఉత్సవాలు




**చట్టం మెదక్ ప్రతినిధి :** మెదక్ వారు తేది 11.03.2025న స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల వారి సమన్వయంతో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలను నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీ.వై.ఎస్.ఓ దామోదర్హా జరై స్వామి వివేకానంద చిత్రపటానికి పులమాల వేసి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. డీ.వై.ఎస్.ఓ దామోదర్ యువతను ఉద్దేశించి మాట్లాడుతూ, మన దేశ భవిష్యత్తు ఈ యువత చేతుల్లోనే ఉంది. ఈరోజు మనం 'అమృత కాలం' గురించి, పంచ ప్రమాణాల గురించి మాట్లాడుకుంటున్నాం. ఈ పంచ ప్రమాణాలు మన దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి చాలా ముఖ్యం. మన ప్రధాని మోదీ గారు మనకు ఇచ్చిన ఈ మార్గదర్శకాలను ప్రతి ఒక్కరూ పాటించాలి అని అన్నారు." "మొదటిది, అభివృద్ధి చెందిన భారతదేశం అనే లక్ష్యం. రెండవది, వలసవాద మనస్తత్వాన్ని తొలగించడం. మూడవది, మన మూలాలను గౌరవించడం. నాలుగవది, ఐక్యతను పెంపొందించడం. మరియు ఐదవది, పౌరులలో కర్తవ్య భావాన్ని పెంపొందించడం. ఈ ఐదు సూత్రాలు మన దేశాన్ని ఉన్నత శిఖరాలకు చేరుస్తాయి. ఈ కార్యక్రమంలో పాల్గొంటున్న యువతీ యువకులు ఈ సూత్రాలను తమ జీవితంలో భాగం చేసుకోవాలని నేను కోరుకుంటున్నాను" అని దామోదర్ తెలిపారు. "ఈ యువ ఉత్సవం ద్వారా, మన యువత తమ ప్రతిభను ప్రదర్శించడానికి ఒక మంచి వేదిక లభిస్తుంది. శాస్త్ర సాంకేతిక ప్రదర్శనలు, కళా ప్రదర్శనలు, రచనా పోటీలు వంటి అనేక కార్యక్రమాలు ఇక్కడ జరుగుతున్నాయి. ఈ కార్యక్రమాలలో పాల్గొని, మీ ప్రతిభను నిరూపించుకోవాలని, జిల్లా స్తాయి యువజన ఉత్సవంలో గెలిచిన దిగువ ప్రథమ విజేతలు రాష్ట్ర స్తాయి పోటీల్లో పాల్గొనన్నున్నారు అని ఎన్.వై కే జిల్లా యువజన అధికారి ఎం.రంజిత్ రెడ్డి తెలిపారు.

# అభివృద్ధి పనుల విషయంలో అధికారులు సమన్వయంతో వ్యవహరించాలి

- మెదక్‌లో అధికారులతో సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు



**చట్టం మెదక్ ప్రతినిధి :** మెదక్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు సంబంధించి అధికారులు, ప్రజాప్రతినిధుల పరస్పర సహకారంతో ప్రణాళిక బద్ధంగా సమన్వయంతో ముందుకు వెళ్ళాలని ఈ విషయంలో తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు, రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్, నీటి పారుదల, మిషన్ భగీరథ, మున్సిపాలిటీ, వైద్య ఆరోగ్య శాఖతో పాటు ఆయా శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ రావు మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గామాత ఆలయం అభివృద్ధి శంకుస్థాపనల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేయరాదన్నారు. అలాగే ఏడుపాయల ఆలయం వద్ద శాశ్వతంగా ఉండేలా నిర్మాణాల పనులు చేపట్టాలని దీంతో పాటు పంచాయతీరాజ్, అటవీ శాఖ అధికారులు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే రోహిత్ రావు సమీక్ష సమావేశంలో సూచించారు. ఈ విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నట్టయితే వెంటనే జిల్లా కలెక్టర్‌తో పాటు తన దృష్టికి తీసుకు వచ్చినట్లయితే సమస్య పరిష్కరించానికి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మెదక్ నియోజక వర్గ వ్యాప్తంగా ఇప్పటి వరకు పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖల ఆధ్వర్యంలో పెండింగ్ పనులను త్వరితగతిన ప్రారంభించడంతో పాటు వేగవంతం చేసి పూర్తి చేయాలన్నారు. దీంతో పాటు నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలోని చెరువుల సుందరీకరణకు అవసరమైన చర్యలు చేపట్టాలని... అందుకు అవసరమైన ప్రతిపాదనలు అందచేయాల్సిందిగా అధికారులను సమీక్ష సమావేశంలో సూచించారు. ప్రస్తుతం వేసవి కాలం దృష్ట్యా నీటి సమస్య తలెత్తకుండా మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందేలా చూడాలని... ఈ విషయంలో ఎలాంటి నీటి ఎద్దడి తలెత్తకుండా ఇప్పటి నుంచే అధికారులు ప్రణాళికలు రూపొందించుకొని క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసి ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తినట్లయితే వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిందిగా తెలిపారు. మెదక్ నియోజకవర్గంలో విద్యుత్తు సమస్య తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని దీనికై ప్రత్యేకంగా సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో రూపొందించిన చర్యలను తక్షణమే చేపట్టాలని... ఎక్కడ కూడా ఇబ్బందులు రాకుండా... లోఓల్టేజి సమస్యలు తలెత్తకుండా చూడాలని తెలిపారు. విద్యుత్తు విషయంలో ఒక్క నిమిషం కూడా కరెంట్ సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని... అందుకు ఎక్కడెక్కడ అదనపు విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్లు అవసరమో ప్రతిపాదనలు తయారు చేసినట్లయితే వెంటనే మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే రోహిత్ రావు సమీక్ష సమావేశంలో వివరించారు. మెదక్, రామాయంపేట, మున్సిపాలిటీలలో అన్ని గ్రామాల్లో వైకుంఠదామాలు ఉండాలని... ఇప్పటికీ లేనట్లయితే వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అందుకు పనులను వేగవంతం చేయాలని ఈ విషయంలో నిధులకు ఎలాంటి కొరతలేదని తెలిపారు. వేసవి కాలం నేపథ్యంలో వాటర్ ట్యాంకులలో క్లోరినేషన్ చేయాలని... గుర్రపుడెక్కలు తొలగించేలా చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు సూచించారు. ప్రస్తుతం ప్లానింగ్ నిధుల కింద విద్యాశాఖకు రూ.2 కోట్లు కేటాయించడం జరుగుతుందని ఈ నిధులతో పాఠశాలల్లో అవసరమైన సదుపాయాలు, మౌలిక వసతులు కల్పించి రానున్న విద్యా సంవత్సరానికి ఎలాంటి సమస్యలు లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఈ విషయంలో మరిన్ని నిధులు అవసరమైతే సైతం మంజూరయ్యేలా చూస్తామని ఎమ్మెల్యే సమీక్ష సమావేశంలో తెలిపారు. మెదక్ నియోజకవర్గంలోని మెదక్, రామాయంపేట మున్సిపాలిటీల్లో దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సూచించారు. అలాగే జిల్లా కేంద్రం మెదక్ పట్టణంలోని మెడికల్ కళాశాలలో అవసరమైన సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని... ప్రస్తుతం ఉన్న సదుపాయాలకు తోడుగా మరిన్ని వసతులు కల్పించనున్నట్లు ఎమ్మెల్యే రోహిత్ రావు పేర్కొన్నారు. మెదక్ నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిపేందుకు తాము కృషి చేస్తున్నామని దీనికి అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సహకారం అవసరమని అప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు వివరించారు.

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ...**

మెదక్ నియోజకవర్గ అభివృద్ధికి అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని అందుకు క్షేత్రస్థాయిలో పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిందిగా తెలిపారు. ఈ విషయంలో ఎక్కడైనా ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకొని అభివృద్ధి పర్చుకోవాలని తెలిపారు. అలాగే ప్రభుత్వం సూచించిన నిబంధనల ప్రకారం పనులు చేపట్టినట్లయితే అభివృద్ధి మరింత సాధ్యమవుతుందని కలెక్టర్ రాహుల్ రాజ్ సమావేశంలో స్పష్టం చేశారు. డీఆర్‌డీవో శ్రీనివాస్ రావు, జడ్పీ సీఈవో, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, మిషన్ భగీరథ, వైద్య, ఆరోగ్య శాఖ, మున్సిపల్ అధికారులు, జిల్లా స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే జీఎస్సార్



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి పట్టణం పేద, నిరుపేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం రోజున భూపాలపల్లి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ. ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటులో భాగంగా మన భూపాలపల్లికి అవకాశం లభించింది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనానికి రూ.200 కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ, ఆర్థిక శాఖ ఆమోదం తెలిపినట్లుగా ఎమ్మెల్యే తెలిపారు. ఈ స్కూల్ మంజూరుతో పేద, మధ్య తరగతి విద్యార్థులకు కార్పొరేట్, అంతర్జాతీయ స్థాయి విద్య అందనుందని అన్నారు. కాగా, రూ.200 కోట్ల నిధులు మంజూరు చేయడంతో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్కలకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సుమారు 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలో అద్భుతమైన క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేయడంతో పాటు, అందులో విద్యా బోధన చేసే ఉపాధ్యాయులకు కూడా అక్కడే వసతి కల్పించడానికి గృహ సముదాయాన్ని నిర్మిస్తామన్నారు. విద్యార్థులకు అన్ని వసతులతో పాటు సాంకేతికంగా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన డిజిటల్ విద్యా బోధన చేయడానికి డిజైన్ చేసినట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, పీసీసీ సభ్యులు దబ్బేట రమేష్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి జైలు శిక్ష




**చట్టం, నవీపేట్ :** నవీపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత ఐదు రోజుల క్రితం పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించగా నవీపేట్ మండలం కమలాపూర్ గ్రామానికి చెందిన గుర్రం గంగాధర్ మద్యం సేవించి పట్టుబడినట్లు ఎస్సై వినయ్ పేర్కొన్నారు. డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తికి మంగళవారం కోర్టులో హాజరు పరచగా స్పెషల్ జుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్జహాన్ బేగం సదరు వ్యక్తికి రెండు రోజులు జైలు శిక్ష విధించినట్లు ఆయన తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టారిత్యనేరమని అన్నారు. మద్యం సేవించి పట్టుబడితే జరిమానాతో పాటు జైలు శిక్ష అనుభవించాల్సి వస్తుందని నవీపేట్ ఎస్సై వినయ్ హెచ్చరించారు.

## దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది



**చట్టం, మెదక్ ప్రతినిధి :** దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో దివ్యాంగుల ప్రజావాణి కార్యక్రమం స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. . జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్వయంగా దివ్యాంగుల వద్దకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగుల కోసం ప్రత్యేక ప్రజావాణి విశేష స్పందన లభిస్తుందని వారి ద్వారా స్వీకరించిన దరఖాస్తును సత్వర న్యాయం జరిగే దిశగా చర్యలు చేపడతామన్నారు, దివ్యాంగుల వివిధ సమస్యలపై 23 దరఖాస్తు స్వీకరించడం జరిగిందని తెలిపారు. మానవతా దృక్పథంతో వాటిని త్వరగా సంబంధిత అధికారుల ద్వారా పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాతా, శిశు మరణాల నియంత్రణే లక్ష్యంగా ఏ.ఎన్.ఎంలు పనిచేయాలి



**చట్టం, మెదక్ ప్రతినిధి :** 8జిల్లాలో మాతా శిశు మరణాల నియంత్రణే లక్ష్యంగా ఏ.ఎన్.ఎంలు పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. మంగళవారం మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఏఎన్ఎం లతో జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాతాశిశు మరణాల నియంత్రణపై ప్రత్యేక చర్యలు తీసుకొంటున్నా మని తెలిపారు. గర్భం దాల్చిన మహిళలు పీహెచ్‌సీ, ప్రభుత్వ ఆసుపత్రులలో వివరాలు నమోదు చేసుకుని మందులు, పౌష్టికాహారం తీసు కునేలా చర్యలు తీసుకోవాలన్నారు. రక్తహీనత, అధిక రక్తపోటు, మధుమేహం, సీ సెక్షన్, కామెర్లు, క్షయ, పిండం ఎదుగు దలకు ముందు రక్తస్రావం తదితర వాటిపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ జాతీయ ఆరోగ్యమిషన్ ద్వారా శిక్షణ ఇస్తున్నామన్నారు. ఇకపై జిల్లాలో ఎలాంటి మాతా శిశు మరణాలు సంభవించకుండా చూడాల్సిన అవసరం ఉందని, ఈ విషయాన్ని ప్రభుత్వ వైద్యులు, ఎ యన్.యం ఆశా కార్యకర్తలు సవాలుగా తీసుకోవాలని తెలిపారు. ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, గ్రామాల పరిధిలో ఒక్క మాతా శిశు మరణం సంభవించకూడదన్న లక్ష్యంతో పనిచేస్తే మాత శిశు మరణాలు తగ్గిపోతాయన్నారు. గత 03 నెలలతో పోలిస్తే జిల్లాలో మాత, శిశు మరణాల సంఖ్య తగ్గిందని, ఇందుకు గాను జిల్లా కలెక్టర్ వైద్య అధికారులు, ఆశ కార్యకర్తలను అభినందిస్తూ మాత శిశు మరణాలు లేని జిల్లాగా మెదక్ జిల్లాను తీర్చి దిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, డిప్యూడి ఎంహెచ్వో తూప్రాన్ జ్ఞానేశ్వర్, డాక్టర్ నవీన్, వెటర్నరీ హెల్త్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సృజన, డాక్టర్ రోహిణి, సంబంధిత ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం సీ.పీ నీ కలిసిన అర్.1 ఏరియా జీఎం



**చట్టం రామగుండం :** అర్.జి.1 ఏరియా జిఎం లలిత్ కుమార్ నూతనంగా రామగుండం పోలీస్ కమిషనర్‌గా భాధ్యతలు చేపట్టిన అంబర్ కిషోర్ ఝ ఐపీఎస్ (సి.పి) ని మర్యాద పూర్వకంగా కలవటం జరిగింది. వారికి స్వాగతం తెలుపుతూ వారినీ శాలువాతో సత్కరించి పుల బోకే అందించటం జరిగింది. జీఎంతో పాటు ఏరియా సెక్యూరిటి ఆఫీసర్ వీరా రెడ్డి ఉన్నారు.

## పిడిఎస్ బియ్యం పట్టివేత



**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** భిక్కనూరు మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో అక్రమ పిడిఎస్ బియ్యం మంగళవారం భిక్కనూరు పోలీసులు పట్టుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన బుగ్గ శ్రీనివాస్ అనే వ్యక్తి పిడిఎస్ రైస్ బియ్యం తక్కువ ధర కొనుక్కొని వాటిని తరలించి ఎక్కువ ధరకు అమ్ముతున్నారని డిటి ఎర్రం కిష్టయ్య పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు బుక్క శ్రీనివాస్ ని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 4.83 కిలోల బియ్యాన్ని సీజ్ చేశామని ఎస్సై ఆంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరంధాములు, రాజా గౌడ్, అశోక్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## రామగుండం నూతన సీపీ ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన బిజేపి నేతలు..!



**చట్టం రామగుండం :** రామగుండం నూతన కమిషనర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన అంబర్ కిషోర్ ఝా ని రామగుండం కమిషనరేట్ కార్యాలయంలో బీజేపీ రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి కమిషనర్ కి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సన్మానించారు. రామగుండం ప్రాంత అభివృద్ధికి మరియు శాంతి భద్రతల పరిరక్షణకు సంపూర్ణ సహకారం అందిస్తామని, నగరంలో ప్రజాసమస్యల పరిష్కారంలో బీజేపీ పూర్తి సహకారం అందిస్తుందని కందుల సంధ్యారాణి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు గాండ్ల ధర్మపురి, తోట కుమారస్వామి మరియు మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్, గుండబోయిన భూమయ్య, కోడూరి రమేష్, సిలువేరు అంజి పాల్గొని, కమిషనర్ కి శుభాకాంక్షలు తెలిపారు.

## హనుమాన్ విగ్రహ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**చట్టం రామగుండం :** గోదావరిఖని : రామగుండం బి పవర్ హౌస్ గడ్డ రాజీవ్ రహదారి సమీపంలో ఉన్న భారీ హనుమాన్ విగ్రహ నిర్మాణ పనులను రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ వారి సతీమణి మనాలి ఠాగూర్ పరిశీలించారు. గతంలో ఈ గుట్టపై బయటపడిన హనుమాన్ విగ్రహం సందర్భంగా ఎమ్మెల్యే ఠాగూర్ మక్కాన్ సింగ్ మనాలి దంపతులు 150 ఫీట్ల భారీ విగ్రహ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే దంపతులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు విగ్రహ నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించారు. నిర్మాణం జరుగుతున్న తీరును సదరు కాంట్రాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలో హనుమంతుని ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఇదే క్రమంలో గుట్టపై బయటపడిన చిన్న పాటి విగ్రహం ప్రదేశంలోనే భారీ విగ్రహం ఏర్పాటు కు రూపకల్పన చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాంతానికి అభయాంజనేయస్వామి దీవెనలు ఎల్ల కాలం ఉండాలని, ప్రాంతం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని అన్నారు. వీలైనంత త్వరలో విగ్రహ నిర్మాణం పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ప్రజలు ఆధ్యాత్మిక చింతనలో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు

## అడ్వకేట్ కు జెడ్ ప్లస్ సెక్యూరిటీ ఇవ్వాలి...



**(చట్టం ప్రతినిధి కామారెడ్డి)L:** దళిత ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ గొంతు అయినటువంటి అడ్వకేట్ చంద్రశేఖర్ ఆజాద్ కి జెడ్ ప్లస్ సెక్యూరిటీ కల్పించాలని భీమ్ ఆర్మీ నిజాంబాద్ మంగళవారం డిమాండ్ చేసింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా భీమ్ ఆర్మీ ప్రతినిధులు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి , కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేయడం జరిగింది. ఘటనలు పునరుత్వం అయితే దేశవ్యాప్తంగా ఆర్మీభీమ్ ఆర్మీ తరపున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల కిష్టయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ సాయినాథ్, గాయకుడు ఉపాధ్యక్షులు షేక్ మీరాజ్, నగర అధ్యక్షుడు విజయ్ సాలంకే, రాహుల్, షేక్ అహ్మద్ లాలా, లక్ష్మణ్, మారుతి, రంజిత్, విశాల్, విజయ్, ధనుష్ వినోద్, నాగరాజ్, చిట్టి, మధుకర్, సునీల్, తదితరులు పాల్గొన్నారు

## ఫిల్టర్ బెడ్ ఆధునీకరణకు నిధులు మంజూరుకు కృషి చేస్తాం



**చట్టం కోరుట్ల ::** కోరుట్ల పట్టణంలో ప్రజల దాహార్తి తీర్చాలనే ఉద్దేశంతో గతంలో స్వర్గీయ మాజీమంత్రి జువ్వాడి రత్నాకర్ రావు హయాంలో నిర్మించినటువంటి పిల్టర్ బెడ్ ప్రస్తుతజనాభా అవసరాల కోసం మరిన్ని నిధులు మంజూరు చేయించి ఆధునికరిస్తామని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణా రావు అన్నారు. కోరుట్ల పట్టణంలోని ఫిల్టర్ బెడ్ ను స్థానిక మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి మంగళవారం సందర్శించిన అనంతరం పత్రిక విలేకరులతో మాట్లాడుతూ గతంలో అప్పటి మంత్రి దివంగత జువ్వాడి రత్నాకర్ రావు హయాంలో ఫిల్టర్ బెడ్ నిర్మాణం చేశారని నేడు కోరుట్ల పట్టణంలో జనాభా పె రిగిన దృశ్య మరిన్ని నిధులు మంజూరు చేయించి పిల్టర్ బెడ్ ఆధునికరించి ప్రజల అవసరాలు తీర్చుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ ఆర్డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్, నయీమ్, రిజ్వాన్ చిట్యాల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సామాజికవేత్త, ప్రాణదాత కటుకం గణేష్ కు ఘన సన్మానం




**చట్టం, కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్‌కు ఏపీజే అబ్దుల్ కలాం అవార్డు తీసుకున్న సందర్భంగా కోరుట్లలోని శ్రీ నారాయణ స్కూల్ లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో స్కూల్ యజమాన్యం కరస్పాండెంట్ శ్రీమతి జ్యోతిర్మయి చేతుల మీదుగా అవార్డు గ్రహీత, ప్రాణదాత కటుకం గణేష్ కు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి కోరుట్ల మరియు చుట్టుపక్కల గ్రామాలలో ఎవరికి అవసరం ఉన్న అత్యవసర సమయంలో రక్తాన్ని అందించడంలో ముందంజలో ఉన్న కటుకం గణేష్ ధన్యజీవి అని పలువురు అభినందించారు. కోరుట్ల ప్రాంతంలో 2007 సంవత్సరంలో రక్తదాన ఉద్యమం ప్రారంభించి, నేటికీ 17 సంవత్సరాలలో 4250 మంది రక్తదాతలతో రక్తాన్ని ఇప్పించిన కటుకం గణేష్ అభినందనీయుడని వారు పేర్కొన్నారు. ఒకప్పుడు రక్తం దొరకక ఎంతోమంది ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయని, ఇప్పుడు గత 17 సంవత్సరాల నుండి సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్ రక్తదానం ఉద్యమాన్ని ప్రారంభించిన నుండి కోరుట్ల ప్రాంతంలోనే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాలలో రక్తదానానికి కొదవ లేకుండా చూస్తున్న వ్యక్తి కటుకం గణేష్ అని వారు ప్రశంసించారు. ముందు భవిష్యత్తులో మరెంతో మందికి రక్తాన్ని అందించి, ప్రాణాలను కాపాడి, ఇలాంటి మరెన్నో కార్యక్రమాలను చేపట్టి ఇంకా మెరుగైన సేవలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ శ్రీమతి పిన్నం చెట్టి జ్యోతిర్మయి, పిన్నంశెట్టి శ్రీనివాస్, శ్రీహర్ష, శ్రీవాస్తవ్, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తడ్కల్ మండల ఏర్పాటుకు మహా ధర్నా




**చట్టం నారాయఖేడ్ :** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిధిలోని నూతన తడ్కల్ మండల కేంద్రాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు ప్రజలు మాట్లాడుతూ గతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తడ్కల్ మండల కేంద్రంగా ఏర్పాటుకై 304 జీవోను జారీ చేయడం జరిగింది. రాష్ట్రంలో ప్రస్తుతం కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం,ప్రభుత్వ పాలకులు నిర్లక్ష్య వైఖరితో వ్యవహరించడంతో మండల ప్రకటన నిలిచిపోయిందని పరిసర ప్రాంత ప్రజలు మండిపడుతున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా కొనసాగుతున్న పట్లోళ్ల సంజీవరెడ్డి,గతంలో నిరసనలు, ధర్నాలు, నిర్వహించిన వారే, తడ్కల్ పరిసర గ్రామాల వెనుకబాటుకు కారణం అవుతున్నారని ప్రజలు ప్రజా సంఘాలు మండిపడుతున్నాయి. గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మొట్ట మొదలు తడ్కల్ మండలంగా ఏర్పాటు చేస్తామన్న నాయకులు కనిపించకుండా పోయారని నూతన మండల ఏర్పాటు మాటే ఎత్తడం లేదని పరిసర ప్రాంత ప్రజలు మండిపడుతున్నారు. గతంలో ఇచ్చిన హామీ తడ్కల్ ను మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తామన్న హామీని వెంటనే మండలంగా ప్రకటించి హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఇది మాటల ప్రభుత్వమే కానీ,చేతల ప్రభుత్వం కాదని విమర్శించారు. ఇప్పటికైనా మించిపోయింది ఏమీ లేదు మీకు మీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉన్నట్లయితే జీవో నంబర్ 304 ను అమలుపరిచి త్వరితగతీన తడ్కల్ ను నూతన మండల కేంద్రంగా ప్రకటించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తొలి ప్రాయంలోనే మండలాల విస్తరణలో భాగంగా అమరణ నిరాహార దీక్షలు,రిలే నిరాహార దీక్షలు, నిర్వారదికంగా చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి, జుక్కల్ మాజీ ఎమ్మెల్యే గంగారాం, మాజీ జడ్పీటీసీ, మాజీ ఎంపీపి, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు ప్రజా సంఘాలు, యువజన సంఘాలు, మండల ఏర్పాటు అభిమానులు, పరిసర గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆద్వర్యం రిలే నిరాహార దీక్ష




**చట్టం / పరకాల :** పరకాల పట్టణ కేంద్రంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రెండవ రోజు రిలే నిరాహార దీక్షను ఏకు శంకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ప్రారంభించారు. దీక్ష శిబిరంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొయ్యడ కుమార్ మాదిగ మండల కార్యదర్శి పెండల సురేష్ మాదిగ మండల నాయకులు పసుల మధుకర్ మాదిగ బొచ్చు శరత్ బాబు మాదిగ చిలువేరు రమేష్ మాదిగ బట్టు సదయ్య మాదిగ కొమురయ్య మాదిగరాజు మాదిగ రాజయ్య మాదిగలు పాల్గొన్నారు.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

## ఎల్లారెడ్డి ఎక్సైజ్ కార్యాలయం తనిఖీ



**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** ఎల్లారెడ్డి ఎక్సైజ్ కార్యాలయాన్నిమంగళవారం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఎక్సైజ్ శాఖ డిప్యూటి కమిషనర్ వి. సోమిరెడ్డి తనిఖీ చేశారు. 2006 నుంచి ఇప్పటి వరకు జరిగిన, నమోదైన కేసులను, దస్త్రాలను తనిఖీ చేసి అన్ని సక్రమంగా ఉండటం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. మత్తు పదార్థాల రవాణా, గంజాయి పట్ల ఉక్కు పాదం మోపాలని ఎక్సైజ్ సీఐ, ఎస్ఐ సిబ్బందికి సూచించారు. గుడుంబా నిలువలు లేకుండా చూడాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ వి.సోమిరెడ్డి, స్థానిక ఎక్సైజ్ సీఐ ఎండి. షాఖీర్ అహ్మద్, ఎస్ఐ జగన్ మోహన్, హెడ్ కానిస్టేబుల్ పెంటయ్య, జూనియర్ అసిస్టెంట్ లు జనార్ధన్, ఆనంద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## షీ టీమ్స్ సిబ్బందితో ఇంటర్మీడియెట్ పరీక్షకేంద్రం వద్ద డేకాయ్ ఆపరేషన్...



**చట్టం గూడూరు :** మహబూబాబాద్ ఎస్పీ సుదీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాలతో..*చట్టం మహబూబాబాద్ జిల్లా షీటీమ్స్ ఎస్ఐ సునంద, వారి సిబ్బంది పార్వతి, సౌభాగ్య, రమేష్ తో కలిసి పరీక్ష కేంద్రం వద్ద ఆకతాయిలను మంగళవారం రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రం టిఎస్ మోడల్ స్కూల్ వద్ద విద్యార్థినుల పట్ల వెకిలచేష్టాలు చేస్తున్న ఆకతాయిలను షిటీమ్స్ సిబ్బంది డెకాయ్ ఆపరేషన్ నిర్వహించి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని షీటీమ్స్ ఆఫీస్ కు తీసుకవచ్చారు. వారి కుటుంబసభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించి తీవ్రంగా హెచ్చరించారు. ఎవరైనా విద్యార్థినులను ఆకతాయిలు వేధింపులకు గురిచేసినట్లయితే వెంటనే dail100, లేదా షీటీమ్స్ నెంబర్ 8712656935, ఫోన్ చేసి లేదా వాట్సాప్ ద్వారా సమాచారం ఇవ్వాలని ఎస్ఐ సునంద తెలిపారు.

## మెంగారంలో ఘనంగా ఎల్లమ్మ తల్లి బోనాలు



**చట్టం న్యూస్ లింగంపేట్ :** లింగంపేట్ మండలంలోని మెంగారం గ్రామంలో మంగళవారం గ్రామస్తులు ఆదిపరాశక్తి రేణుక ఎల్లమ్మ అమ్మవారికి బోనాల పండుగ నిర్వహించారు. ఉదయం నుండి అమ్మవారి ఆలయంలో గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎంతో నియమ నిష్ఠలతో ఏర్పాటు చేసిన పవిత్ర బోనాలను అలంకరించి మహిళలు బోనాలను నెత్తిన ఎత్తుకొని డప్పు చప్పుల్ల తో శివసత్తుల శిగాలతో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా బోనాల శోభాయాత్ర నిర్వహించారు. ఆలయం వరకు ర్యాలీగా వెళ్లి అమ్మవారి ఆలయం చుట్టూ ఐదు సార్లు ప్రదక్షిణాలు చేశారు అనంతరం బోనాలను అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పూడికతీత మట్టి తరలింపు వేగంగా జరగాలి

**హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద**




**చట్టం /హనుమకొండ:** భద్రకాళి చెరువు పూడికతీత మట్టి తరలింపు ప్రక్రియ వేగవంతంగా జరగాలని హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి.ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద అన్నారు. మంగళవారం భద్రకాళి చెరువు లో పూడికతీత పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో కలెక్టర్లు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి పరిశీలించారు. భద్రకాళి చెరువు నుండి పూడికతీత మట్టి తరలింపు రూట్ మ్యాప్, వాహనాల రాకపోకలకు సంబంధించి వేస్తున్న ఫార్మేషన్ రోడ్డు పనులు, మట్టి తరలించేందుకు ఇచ్చే వాహనాల కూపన్లను పరిశీలించారు. భద్రకాళి చెరువు పూడికతీత మట్టిని ఎంత తరలించారనే వివరాలను నీటిపారుదల శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. చెరువులో నుండి కట్టవరకు చేపట్టిన ఫార్మేషన్ రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ భద్రకాళి చెరువు పూడికతీత మట్టి తరలింపును అధికారులు వేగవంతం చేయాలన్నారు. పూడికతీత మట్టి ని బుధవారం నుండి ప్రారంభించాలన్నారు. పూడికతీత మట్టి పనులు జరుగుతున్న ప్రాంతంలో విద్యుత్తులైట్లను ఏర్పాటు చేయాలన్నారు. మట్టి తరలింపు వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. పూడికతీత మట్టి పనులు సజావుగా సాగేటట్టు అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, సాగునీటిపారుదల శాఖ ఈఈ శంకర్, డీఈ హర్షవర్ధన్ , కుడా పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీం రావు, ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చిన్న సాయం కుటుంబానికి భరోసానిద్దాం..



**చట్టం/ పరకాల :** శాయంపేట మండలం జోగంపల్లి గ్రామంలో కొన్ని సంవత్సరాల క్రితం కౌటం బిక్షపతి ముదిరాజ్ చేప వేట కోసం వెళ్లి చెరువులో చేపలు పట్టే క్రమంలో వల చుట్టుకొని చనిపోయాడు. కౌటం బిక్షపతి తల్లిదండ్రులు కూడా చనిపోవడంతో కన్నీటి పర్యంతంలో ఆ కుటుంబం, వీరిది నిరుపేద కుటుంబం, రేక్కాడితే గాని డొక్కడని కుటుంబం వారిది,ఆ గృహిణికి, కుమారులకు పెద్దదిక్కులను కోల్పోయి దీనస్థితిలో వీరి కుటుంబం ఉంది. ఈ కుటుంబం గుడిసెలో ఉంటూ,ఆ కుమారుల బంగారు భవిష్యత్తు ఎలా ఉంటుందో అని ఆ తల్లి కన్నీటి పర్యంతం అవుతుంది. ఈ కుటుంబానికి భరోస కల్పించి ఆర్థిక సాయం అందజేసి ముదిరాజులం అండదండగా నిలుద్దాం.. నిరుపేద ముదిరాజ్ కుటుంబానికి చేయూత అందిద్దాం..ఈ కుటుంబానికి ఆర్థిక సాయం చేయడానికి దాతలు భూపాలపల్లి జిల్లా మెపా ప్రధాన కార్యదర్శి కౌటం రమేష్ ముదిరాజ్ ఫోన్, గూగుల్ పే నెంబర్ 8008922956 కు సాయం అందజేయగలరని కోరుతున్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన డాక్టర్ కాళీ ప్రసాద్ రావు



**చట్టం / పరకాల :** పరకాల నియోజకవర్గం దామెర మండలం దామెర గ్రామానికి చెందిన పున్నం నాగరాజు గారు ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని బిజెపి రాష్ట్ర నాయకులు, పరకాల నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ , పరామర్శించి అండగా ఉంటానని చెప్పి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మాజీ సర్పంచ్ గురిజాల శ్రీ రామ్ రెడ్డి,మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్, మాజీ మండల అధ్యక్షులు జంగిలి నాగరాజు, కో కన్వీనర్ మదారపు రతన్ కుమార్, వేల్పుల సుధాకర్, దామెరపుల బిక్షపతి, కన్నె కొమురయ్య, సండేసారీ సంతోష్, శక్తి ఇంచార్జ్ ఎక్కలదేవి రమేష్,బూత్ అధ్యక్షులు వేల్పుల ప్రశాంత్,మెరుగు శ్రీను వేల్పుల బాలు, పెంట ప్రశాంత్, వావిలాల గణేష్, కనుకుంట్ల రాము, నాగరాజు, పాల్గొన్నారు.

# 40 నెలల్లో ఎస్టీపీపీ 800 మెగావాట్ల పవర్ ప్లాంట్ పూర్తి చేయాలి

- **వచ్చే నెలలో పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి**
- **ప్లాంట్ నిర్మాణానికి బి.హెచ్.ఇ.ఎల్. తో ఒప్పందం సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్**



**చట్టం రామగుండం :**మంచిర్యాల జిల్లా జైపూర్ వద్ద గల 1200 మెగావాట్ల సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్ర ప్రాంగణంలో మరో 800 మెగావాట్ల అల్ట్రా సూపర్ క్రిటికల్ థర్మల్ ప్లాంట్ నిర్మాణానికి ఇప్పటికే టెండర్లు పూర్తి కాగా సోమవారం సాయంత్రం ఈ నిర్మాణ పనులకు సంబంధించి ప్రభుత్వ సంస్థ అయిన భారత్ హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్ (బి.హెచ్.ఇ.ఎల్.) తో సింగరేణి సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది. హైదరాబాద్ సింగరేణి భవన్ లో జరిగిన ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ తరఫున సీఎండీ ఎన్.బలరామ్ తో పాటు డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి .సత్యనారాయణ రావు, డైరెక్టర్ (ఆపరేషన్స్), ఎల్.వి.సూర్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) ఎస్.డి.ఎం.సుభానీ, సింగరేణి విద్యుత్ విభాగం ఉన్నతాధికారులు, బి.హెచ్.ఇ.ఎల్. నుంచి జనరల్ మేనేజర్ మరియు హెడ్ పార్థసారథి దాస్, జీఎం జోగేష్ గులాటి, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ.. గరిష్టంగా నాలుగు సంవత్సరాల్లో పూర్తి చేయాలని ఒప్పందం ఉన్నప్పటికీ, 40 నెలల్లోనే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇందుకు అనుగుణంగా వచ్చే నెల నుంచే పనులు ప్రారంభించాలన్నారు. ఇచ్చిన షెడ్యూల్ లోపే పనులు పూర్తయ్యేలా నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. పవర్ ప్రాజెక్టు ప్రాంగణంలో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, వీటిని వినియోగించుకుని త్వరితగతిన ప్లాంట్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా బీహెచ్ఈఎల్ జీఎం అండ్ హెడ్ పార్థసారథి దాస్ మాట్లాడుతూ.. సింగరేణి పవర్ ప్లాంట్ను అతి ప్రాధాన్య ప్రాజెక్టుగా తమ బోర్డు నిర్ణయించిందని, ఈ నేపథ్యంలో పనులను వెంటనే ప్రారంభిస్తామన్నారు. గతంలో చేపట్టిన 1200 మెగావాట్ల ప్రాజెక్టులో ఎదురైన సమస్యలను ముందే అధిగమించేలా ప్రణాళికలు రూపొందించినట్లు వెల్లడించారు.

**ప్లాంట్ పూర్తయితే ఏటా రూ.300 కోట్ల లాభాలు...**

ఈ ఒప్పందం ప్రకారం బి.హెచ్.ఇ.ఎల్. సంస్థ 800 మెగావాట్ల అల్ట్రా సూపర్ క్రిటికల్ థర్మల్ విద్యుత్ కేంద్రానికి సంబంధించి బాయిలర్స్, టర్బైన్స్, జనరేటర్ల (బి.టీ.జి.) ఏర్పాటుతోపాటు అన్ని రకాల సివిల్ తదితర అన్ని నిర్మాణాలను 48 నెలల్లో అనగా నాలుగేళ్లలో పూర్తిచేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం సింగరేణి సంస్థ 2016లో పూర్తయిన 1200 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రం విజయవంతంగా నడుస్తూ కంపెనీకి ప్రతి ఏడాది సుమారు 450 కోట్ల రూపాయల వరకు లాభాలను ఆర్జించి పెడుతుంది. ఇప్పటివరకు ఈ ప్లాంటు సుమారు 70 వేల మిలియన్ యూనిట్ల విద్యుత్ ను రాష్ట్ర అవసరాలకు అందించింది. ఈ నేపథ్యంలో సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం పలుమార్లు దేశంలో రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న థర్మల్ విద్యుత్ కేంద్రాలలో కెల్లా అత్యధికంగా ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ (పీ.ఎల్.ఎఫ్.) సాధిస్తూ జాతీయస్థాయిలో గుర్తింపు పొందింది. ఈ ప్లాంట్ పనితీరుపై సంతృప్తిని వ్యక్తం చేస్తూ ఇదే ప్రాంగణంలో సింగరేణి సంస్థ మరో యూనిట్ స్థాపించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. దీనితో ఈ కొత్త ప్లాంట్ కు టెండర్ ప్రక్రియ పూర్తి చేసి నిర్మాణ పనులకు ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది. ఈ ప్లాంట్ పూర్తయితే సింగరేణి సంస్థకు ఏడాదికి మరో 300 కోట్ల రూపాయల వరకు లాభాలు చేకూరే అవకాశం ఉంది. ఇది సింగరేణి ప్రగతికి ఎంతో దోహదపడుతుంది.


## ప్రభుత్వ అధికారిని బెదిరించి డబ్బులు వసూలు చేసిన రౌడీషీటర్ ముఠాఅరెస్ట్



**చట్టం కోరుట్ల :**జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం ఇబ్రహీంపట్నం మండలం పరిసర ప్రాంతాలలో గత కొంతకాలం నుండి అక్రమంగా ఇసుక, మొరం రవాణా, భూమి సెటిల్మెంట్ దందాలు చేస్తూ, వారి అక్రమాలపై ఎదురు తిరిగిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడతామణి బెదిరింపులకు పాల్పడుతున్న రౌడీ షీటర్ ముఠా అమాయక ప్రజలు, వ్యాపారులు, ప్రభుత్వ అధికారుల నుండి డబ్బులు వాసులు చేస్తున్న రౌడీ ముఠాను మేట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏ నిరంజన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం సబ్ ఇన్స్పెక్టర్ ఏ అనిల్ లు మంగళవారం అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఏ నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం అరెస్టు అయిన నిందితుల వివరాలు రెంజర్ల అజయ్ (31),బత్తుల భరత్ (36),జెట్టి లక్ష్మన్ (33),ఎన్నం రమేష్ అనే నిందితుడు పరారిలో ఉన్నట్లు తెలిపారు. నిందితులు ఒక ముఠాగా ఏర్పడి గత కొంత కాలం నుండి అక్రమ ఇసుక, మొరం రవాణా చేస్తూ, సెటిల్మెంట్ దందాలు చేస్తూ, అమాయకులను బెదిరించి డబ్బులు వాసులు చేసేవారు. ఎవరైనా వారి మాట వినకపోతే వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడతామణి బెదిరించేవారు. ఈ విధంగా వచ్చిన డబ్బులను పంచుకొని ఖర్చు చేసుకొనేవారని అన్నారు. ముఖ్యంగా ఇందులో బత్తుల భరత్ అనే వ్యక్తి గతంలో వివిధ నేరాలకు పాల్పడగా అతనిపై మేట్ పల్లి పోలీస్ స్టేషన్ లో రౌడీ షిట్ తో పాటు ఇతర కేసులలో నిందితుడిగా ఉన్నాడని అన్నారు. ఫిబ్రవరి 12 న రెంజర్ల అజయ్ అనే నిందితుడు రాజేశ్వర్రావు పేట్ లో అక్రమ మొరం రవాణా చేస్తుండగా, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ డీఈఈ లక్కంపల్లి అరునోదయ్ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ లస్మయ్యలు అడ్డుకున్నారని అన్నారు. వెంటనే అజయ్ ఈ విషయాన్ని ఎన్నం రమేష్ కు ఫోన్ ద్వారా తెలియజేయగా, రమేష్ అక్కడికి వచ్చి డీఈఈ అరునోదయ్ కుమార్ ను దుశించాడని వారి అక్రమ రవాణాను అడ్డుకుంటే డీఈఈ అరునోదయ్ కుమార్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతామణి రమేష్ బెదిరించడంతో డీఈఈ అరునోదయ్ కుమార్ బయపడి అక్కడినుండి పారిపోయారని అన్నారు. ఆ తర్వాత బత్తుల భరత్ డీఈఈ అరునోదయ్ కుమార్ కు ఫోన్ చేసి, కులం పేరుతో దుషించారని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతామణి, చంపుతామణి బెదిరించి, కేసు పెట్టకుండా ఉండాలంటే మూడు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారని అన్నారు. ఫిబ్రవరి 15 న జెట్టి లక్ష్మన్ కూడా డీఈఈ అరునోదయ్ కుమార్ కు ఫోన్ చేసి, వెంకట్రావుపేట్ గుట్టవద్దకు వచ్చి మాట్లాడి సమస్య పరిష్కరించాలని, లేకపోతే చంపుతామణి బెదిరించాడని అన్నారు. దీంతో భయపడిన డీఈఈ అరునోదయ్ కుమార్ బత్తుల భరత్ కు ఫోన్ ద్వారా రెండుసార్లు మొత్తం లక్ష పదివేలు పంపించారని, నలుబై వేలు నగదు రూపంలో జెట్టి లక్ష్మన్ కు ఇచ్చారని అన్నారు. ఆ తర్వాత కూడా తరచూ వారు డీఈఈ అరునోదయ్ కుమార్ కు ఫోన్ చేసి మిగతా లక్షయాభైవేల రూపాయలు ఇవ్వాలని లేకపోతే చంపుతామణి బెదిరింపులకి పాల్పడగా, వారి వేధింపులు తట్టుకోలేక డీఈఈ అరునోదయ్ కుమార్ మార్చ్ 06 వ తేదీన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ కు ఫిర్యాదు చేయగా నలుగురు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని అన్నారు. మార్చి 10 రాత్రి ముగ్గురు నిందితులైన, అజయ్, భరత్, లక్ష్మన్ లు గండి హనుమాన్ దేవాలయం సమీపంలో మేట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏ నిరంజన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ పట్టుకొని వారి వద్దనుండి రెండు ఫోన్లు, ఎనభై వేల రూపాయల నగదు స్వాధీనపరచుకొని తదుపరి చర్యల నిమిత్తం కోర్టులో హాజరుపరుచనైనదని అన్నారు. పరారిలో ఉన్న మరో నిందితుడు ఎన్నం రమేష్ ను అతి త్వరలో పట్టుకొని కోర్టులో హాజరు పరుస్తామని సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. మేట్ పల్లి సర్కిల్ పరిధిలో ఎవరైనా అక్రమ ఇసుక, మొరం రవాణా, భూముల సెటిల్మెంట్ దందాలకు పాల్పడి ప్రజల నుండి డబ్బులు వసూలు చేసినట్టు తెలిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోని అట్టి నేరస్తులపై పిడి ఆక్ట్ విధించబడునని మేట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏ నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.

## పార్టీలకు అతీతంగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం

- **ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**



**చట్టం / పరకాల :** పార్టీలకు అతీతంగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. మంగళ వారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల టౌన్ & మండలం ,నడికూడ, ఆత్మకూర్, దామెర మండలాలకు చేసిన అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ&షాది ముభారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ..... సిఎం అర్ ఎఫ్ పేద ప్రజలకు వరమని అనారోగ్య కారణాలతో ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ప్రభుత్వం తరఫున బాధ్యతగా నేరుగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నామని తెలిపారు. పేదింటి ఆడబిడ్డలకు అండగా కళ్యాణ లక్ష్మి & షాదీ ముబారక్ పథకాలు నిలుస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు మొత్తం కళ్యాణ లక్ష్మి & షాది ముబారక్ ద్వారా ఆర్థిక సహాయం 1556మందికి 15 కోట్ల 57 లక్షల 78వేల 496 రూపాయలు,సీఎంఆర్ఎఫ్ పథకం ద్వారా 1173 మంది లబ్ధిదారులకు 3కోట్ల 68 లక్షల 61 వేల రూపాయలను,ఎల్ఓసి పథకం ద్వారా 69 మందికి 1 కోటి 33 లక్షల 91వేల రూపాయల విలువ గల చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయంతో పంపిణీ చేసామని అన్నారు. పరకాల నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటుకు 200 కోట్ల నిధులు కేటాయించిన సందర్భంగా ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క లకు ధన్యాదములు తెలిపారు.

## శ్రీచైతన్య విద్యాసంస్థల్లో రెండో రోజు ఐటీ సోదాలు

- **రూ.5 కోట్లు స్వాధీనం చేసుకున్న అధికారులు**
- **దేశవ్యాప్తంగా 10 చోట్ల ఏకకాలంలో దాడులు**
- **పెద్ద మొత్తంలో అనధికారిక లావాదేవీలు చేస్తున్నట్టు గుర్తింపు**




**చట్టం , హైదరాబాద్:** శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో రెండో రోజు ఐటీ సోదాలు కొనసాగుతున్నాయి. ఏపీ, తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా ఏకకాలంలో 10 ప్రాంతాల్లో ఐటీ అధికారులు దాడులు నిర్వహిస్తున్నారు. ఈ తనిఖీల్లో భాగంగా ఐటీ అధికారులు రూ.5 కోట్ల నగదు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. కాగా, కొత్త ఆర్థిక సంవత్సరం, రాబోయే విద్యా సంవత్సరం నేపథ్యంలో ఫీజుల వసూళ్లు, ఐటీ చెల్లింపులపై ఆరా తీస్తోంది ఐటీ. ఇందులో భాగంగా శ్రీచైతన్య విద్యాసంస్థల్లో సోమవారం సోదాలు నిర్వహించింది. ఈ తనిఖీలు మంగళవారం కూడా కొనసాగాయి. ఈ మేరకు ఏపీ, తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న శ్రీ చైతన్య విద్యా సంస్థల్లో అధికారులు తనిఖీలు చేస్తున్నారు. లావాదేవీల మెయింటెనెన్స్ కోసం ఉపయోగించిన సాఫ్ట్ వేర్లను పరిశీలించారు. శ్రీ చైతన్య కాలేజీలతో పాటు ట్రస్ట్, ఇతర ప్రైవేట్ కంపెనీల ట్యాక్స్ చెల్లింపులను వెరిఫై చేస్తున్నారు ఐటీ అధికారులు. శ్రీచైతన్య విద్యాసంస్థలకు చెందిన గత ఐదు సంవత్సరాల ఐటీ చెల్లింపుల వివరాల ఆధారంగా సోదాలు నిర్వహిస్తున్నారు. ఏటా ఫీజుల పెంపుతో పాటు అధిక మొత్తంలో అనధికారిక లావాదేవీలు చేస్తున్నట్టు గుర్తించారు. ఇందులో రెండు విధానాలను అవలంబిస్తున్నట్టు ఐటీ శాఖ అనుమానిస్తోంది. ఇన్కమ్ ట్యాక్స్ నుంచి తప్పించుకునే క్రమంలో అధికశాతం ఫీజులను నగదు రూపంలోనే వసూలు చేస్తున్నారని, అతి తక్కువ శాతం మాత్రమే ఆన్లైన్ పేమెంట్ విధానంలో వసూలు చేస్తున్నారని ఆధారాలు సేకరించినట్టు సమాచారం. ఇలా వసూలు చేసిన ఫీజులకు సంబంధించి ట్యాక్స్ చెల్లించకుండా ఎగవేసినట్లు ఐటీ సోదాల్లో బయటపడినట్టు తెలిసింది. హైదరాబాద్ మాదాపూర్‌లోని శ్రీ చైతన్య హెడ్ ఆఫీస్‌లో తనిఖీలు కొనసాగుతున్నాయి. కాగా, 2020లోనూ శ్రీ చైతన్య కాలేజీలపై ఐటీ దాడులు జరిగాయి. ఈ తనిఖీల్లో 11 కోట్ల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు. తాజా సోదాల్లోనూ రూ.5 కోట్లు పట్టుబడటం గమనార్హం. శ్రీ చైతన్య విద్యా సంస్థల్లో జరుగుతోన్న దాడులపై ఐటీ అధికారులు ఇప్పటికే ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.

## గద్దర్ అవార్డులకు నోటిఫికేషన్

**చట్టం , హైదరాబాద్:** తెలుగు సినీ ఇండస్ట్రీని ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం గద్దర్ అవార్డులను ఇవ్వనున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో 2014 నుంచి 2023 వరకూ ఒక్కో ఏడాదికి ఉత్తమ చలన చిత్రానికి అవార్డు ఇవ్వాలని నిర్ణయించింది. అవార్డులకు సంబంధించిన విధి విధానాలను మంగళవారం ఖరారు చేసింది. ఈ నెల 13 నుంచి అవార్డుల కోసం దరఖాస్తులను స్వీకరించనుంది. నటీనటులు, సాంకేతిక నిపుణులతో పాటు, ఫీచర్ ఫిల్మ్, జాతీయ సమైక్యత చిత్రం, బాలల చలనచిత్రం విభాగం, పర్యావరణం, హెరిటేజ్, చరిత్రపై తీసే చిత్రాలకు పురస్కారాలు అందజేయనున్నారు. తొలి ఫీచర్ ఫిల్మ్, యానిమేషన్ ఫిల్మ్, సోషల్ ఎఫెక్ట్ ఫిల్మ్, డాక్యుమెంటరీ ఫిల్మ్, షార్ట్ ఫిల్మ్ విభాగాల్లోనూ ఈ అవార్డును ప్రదానం చేయనున్నారు. తెలుగు సినిమాపై పుస్తకాలు, విశ్లేషణాత్మక వ్యాసాలు, నటీనటులు, సాంకేతిక నిపుణులకూ ఈ అవార్డును ఇవ్వనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. పైడి జయరాజ్, కాంతారావు, ఎం.ప్రభాకర్‌రెడ్డి పేర్లతో అవార్డులు కొనసాగించాలని నిర్ణయించింది.

## గ్రూప్ 2 ఫలితాల విడుదల

**చట్టం హైదరాబాద్:** తెలంగాణ గ్రూప్ 2 పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. టీజీపీఎస్సీ అభ్యర్థుల మార్కులతో పాటు జనరల్ ర్యాంకుల జాబితాను ప్రకటించింది. ఫైనల్ కీ, మాస్టర్ క్వశ్చన్ పేపర్లు, ఓఎంఆర్ షీట్లను అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపర్చింది. రాష్ట్రంలో 783 గ్రూప్ 2 ఉద్యోగాల భర్తీకి గతేడాది డిసెంబర్ 15, 16 తేదీల్లో నిర్వహించిన పరీక్షకు 5,51,943మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. మొత్తం నాలుగు పేపర్లుగా గ్రూప్ 2 పరీక్ష నిర్వహించగా.. 2,49,964మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ పరీక్షలో 13,315మందిని ఇన్వ్యాలిడేటెడ్‌గా ప్రకటించి.. 2,36,649మంది అభ్యర్థులతో జనరల్ ర్యాంకింగ్ జాబితాను టీజీపీఎస్సీ విడుదల చేసింది. ఫైనల్ కీ, మాస్టర్ క్వశ్చన్ పేపర్లను మార్చి 11 నుంచి ఏప్రిల్ 9వరకు అందుబాటులో ఉంటాయి. అభ్యర్థులు తమ ఓఎంఆర్ షీట్లను వ్యక్తిగత లాగిన్‌లలో టీజీపీఎస్సీ ఐడీ, హాల్‌టికెట్ నంబర్, పుట్టిన తేదీ వివరాలను ఎంటర్ చేసి రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు వచ్చిన ఓటీపీ ఆధారంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. టీజీపీఎస్సీ విడుదల చేసిన జనరల్ ర్యాంకింగ్స్ ఆధారంగా తగిన సంఖ్యలో అభ్యర్థులను సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం ఎంపిక చేస్తారు. వారికి వ్యక్తిగతంగా, టీజీపీఎస్సీ వెబ్‌సైట్ ద్వారా సమాచారం అందిస్తారు.

**31 ర్యాంకుల్లో అబ్బాయిలే..**

గ్రూప్ 2 పరీక్ష ఫలితాల్లో పలువురు విద్యార్థులు సత్తా చాటారు. మొత్తం 600 మార్కులకు పరీక్షలు జరగ్గా.. నారు వెంకట హర్షవర్ధన్ అనే విద్యార్థి 447.088 మార్కులతో తొలి ర్యాంకు సాధించాడు. వద్లకొండ సచిన్ రెండో ర్యాంకు, బి. మనోహర్ రావు మూడో ర్యాంకులతో సత్తా చాటారు. టాప్ 31 ర్యాంకుల్లో అందరూ అబ్బాయిలే ఉండటం గమనార్హం.

1. **నారు వెంకట హర్షవర్ధన్ (447.088 మార్కులు)**
2. **వద్లకొండ సచిన్ (444.754 మార్కులు)**
3. **బి మనోహర్‌రావు (439.344 మార్కులు)**
4. **శ్రీరామ్ మధు (438.972 మార్కులు)**
5. **చింతపల్లి ప్రీతమ్ రెడ్డి (431.102 మార్కులు)**
6. **అఖిల్ ఎర్రా (430.807 మార్కులు)**
7. **గొడ్డేటి అశోక్ (425.842 మార్కులు)**
8. **చిమ్ముల రాజశేఖర్ ( 423.933 మార్కులు)**
9. **మేకల ఉపేందర్ (423.119 మార్కులు)**
10. **కరింగు నరేష్ (422.989 మార్కులు)**

PRINTED, PUBLISHED AND OWNED BY SIRIGADA PRASAD AND PRINTED AT INDUR OFFSET PRINTERS, OPPOSITE CHEER HANUMAN TEMPLE, WEEKLY BAZAR, NIZAMABAD DISTRICT,TELANGANA 503001., AND PUBLISHED AT: H.NO. 3-3-486/2, GAYATHRINAGAR, VARNI ROAD, NIZAMABAD DISTRICT, TELANGANA - 503001.,EDITOR: SIRIGADA PRASAD. RNI.NO. TELTEL/2010/32350. CELL ;9948884497. PRASADSIRIGADA27@GMAIL.COM